AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com

BHUVI
Alkaline Water
Extra Hydrating than other water
Restores Ph balance in the body
Help's reduce signs of aging
increases Energy levels.
For Franchise Contact :
Cell : 9440469321 | 9010879980
6281201142 | 9959623321

akshithanews akshithatelugudaily
సంపుటి : 14 సంచిక : 167 | శనివారం 10, ఫిబ్రవరి 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00



# సీఎం రేవంత్ రెడ్డికి సుప్రీంకోర్టు నోటీసులు..

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు నోటీసులు జారీచేసింది. తెలుగు రాష్ట్రాల్లో పెను సంచలనం సృష్టించిన ఓటుకు నోటు కేసు విచారణను తెలంగాణ నుంచి మధ్యప్రదేశ్‌కు మార్చాలని సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. హైదరాబాద్ నుంచి కేసు విచారణ మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌కు మార్చాలని ట్రాన్స్ఫర్ పిటిషన్‌ను మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత జగదీష్ రెడ్డి దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం విచారణ జరిపింది. కేసు విచారణను భోపాల్‌కు బదిలీ చేయాలన్న వ్యవహారంపై తెలంగాణ ప్రభుత్వానికి, రేవంత్ రెడ్డికి, ఇతర ప్రతివాదులకు ధర్మాసనం నోటీసులు ఇచ్చింది.

# మోదీ అలా చెప్పారనే ఆయన కులం గురించి మాట్లాడుతున్నారు

**ఢిల్లీ,అక్షిత ప్రతినిధి :**

ప్రధాని మోదీ పార్లమెంట్ ఉభయ సభల్లో కాంగ్రెస్ బడుగు, బలహీన వర్గాలకు వ్యతిరేకం అనే విషయాన్ని తెలిపారని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ తెలిపారు. రిజర్వేషన్లను నెహ్రూ అడ్డుకున్న విషయాన్ని బట్టబయలు చేశారన్నారు. ఎస్టీ, ఎస్సీ, బిసి రిజర్వేషన్లను నెహ్రూ వ్యతిరేకించారన్నారు. దీనిని కాంగ్రెస్ జీర్ణించుకోలేక పోయిందని.. అందుకే మోదీ కులంపై ఇపుడు మాట్లాడుతున్నారని లక్ష్మణ్ దుయ్యబట్టారు. మోదీ కులంపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ తప్పుడు, అసంబద్ధ వాఖ్యలు చేస్తున్నారన్నారు. మోదీ ముఖ్య మంత్రి అయ్యాక ఓబీసీలో ఆయన కులం చేరిందని తప్పుడు ప్రచా రం చేస్తున్నారన్నారని లక్ష్మణ్ అన్నారు. మోదీతో పాటు ఓబీసీ సమా జానికి రాహుల్ క్షమాపణ చెప్పాలన్నారు. బీజేపీ కుల గణను ఎక్కడా అడ్డుకోలేదని.. అడ్డుపడలేదని లక్ష్మణ్ వివరించారు.

# ఇంకా అధికారంలో ఉన్నట్లే బీఆర్ఎస్ నేతల ఫీలింగ్..: మంత్రి పొన్నం

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

బీఆర్ఎస్ నాయకులు ఇంకా అధికారంలో ఉన్నామని, మేము ఏం చెబితే అది వినాలనే ఫీలింగ్‌లో ఉన్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర్ అయ్యారు. శుక్రవారం అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే చర్చలో భాగంగా మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఇప్పటి వరకు 15 కోట్ల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేశారన్నారు. రూ. 535 కోట్ల విలువ గల బస్ ఫెయిర్స్‌ని ప్రభుత్వం చెల్లించిందన్నారు. ఆటో డ్రైవర్లకు నెలకు కూ. 15వేలు ఇవ్వాలని హరీష్ రావు అంటున్నారని, మరి బీఆర్ఎస్ హయంలో ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఆటో పన్ను రద్దు చేస్తున్నామని చలాన్ల పేరుతో వేల రూపాయలు వసులు చేశారని ఆరోపించారు.సభని తప్పుదోవ పట్టించే విధంగా 21 మంది ఆత్మహత్య చేసుకున్నారని అంటున్నారని, అటో డ్రైవర్లను బీఆర్ఎస్ నేతలే ఆత్మహత్యలకు ప్రేరేపిస్తున్నారని మంత్రి పొన్నం మండిపడ్డారు.బస్సులు ప్రయాణికుల దగ్గరకు వెళ్లడం లేదని, ప్రయాణికులే బస్సుల దగ్గరకు ఆటోల ద్వారా వస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అక్కా, చెల్లెలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తే ఎందుకు అంత ఈర్ష్య పడుతున్నారన్నారు. వాళ్ళకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించవద్దా? మీరు వ్యతిరేకిస్తున్నారా? అని నిలదీశారు. గతంలో మీరు ఎపుడైనా ఆటోల్లో ప్రయాణం చేసారా?.. మరి ఈ రోజు పెద్ద పెద్ద దొరలు ఆటోల్లో వస్తున్నారని ఎద్దేవా చేశారు. అహంకార ఫ్యూడల్‌గా ఆటోల్లో ప్రయాణం చేస్తున్నారని, ఆటో కార్మికులు జీవనోపాధి కోసం నడుపుకుంటే ఈ ఫ్యూడల్స్ ఆటోల్లో వచ్చి ఆటో కార్మికులను అవమానపరుస్తున్నారని అన్నారు. ఆర్టీసీని ప్రక్షాళన చేస్తున్నామని, ఆర్టీసీ కార్మికుల సంక్షేమమే తమ ధ్యేయమని, ఆటో కార్మికులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉండి ఆర్టీసీని నిర్వీర్యం చేసిందని, ఆటో వాళ్ళకు ఎన్నికల్లో హామీ ఇచ్చామని, న్యాయం చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఒక బీసీ బిడ్డగా చెబుతున్నా.. మైనారిటీ, ఎస్సీ, ఎస్టీ బిడ్డలను అవమాన పరుస్తున్నారని బీఆర్ఎస్ నేతలపై మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు.

# పోలీస్ కమిషనర్ ను మార్యాదపూర్వకంగా కల్సిన ఇన్స్ స్పెక్టర్లు



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఉత్తర్వుల మేరకు నూతనంగా స్టేషన్ ఇన్స్ స్పెక్టర్లు గా బాధ్యతలు చేపట్టిన ఇన్స్ స్పెక్టర్లు శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ ను కమిషనరేట్ కార్యాలయములో మర్యాదపూర్వకంగా కలుసు కొని పుష్పాగుచ్చాలు, పూల మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఇన్స్ స్పెక్టర్లకు పోలీస్ కమిషనర్ ముందుగా అభినందనలు తెలియజేసారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నిజాయితీ తో విధులు నిర్వహిస్తూ, న్యాయం జరుగుతుందనే భరోసా ను బాధితులకు కల్పిస్తూ, ఫిర్యాదు లపై తక్షణమే స్పందిస్తూ విధులు నిర్వహించాలని పోలీస్ కమిషనర్ అధికారులకు తెలిపారు. పోలీస్ కమిషనర్ ను కల్సిన వారిలో మట్టేవాడ, హనుమకొండ, నర్సంపేట,పరకాల, అత్మకూరు, గీసుగొండ,రఘునాథ్ పల్లి సర్కిల్, నెక్కొండ సర్కిల్, ట్రాఫిక్, వరంగల్ ట్రాఫిక్, టాస్క్ ఫోర్స్ ఇన్స్ స్పెక్టర్లు గోపి, సతీష్, రమణ మూర్తి,అబ్బయ్య, సంతోష్,బాబూలాల్ శ్రీనివాస్, చంద్రమోహన్, వున్నారు.

# పెండింగ్ స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

శుక్రవారం ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఏ ఐ ఎస్ ఎఫ్ కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ల్యాదాల్ల శరత్ మాట్లాడుతూ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో పెండింగ్ స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని గత మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న స్కాలర్ షిప్ లను గత ప్రభుత్వం అందించలేదనీ నూతన ప్రభుత్వం విద్య రంగానికి అధిక బడ్జెట్ కేటాయించాలనీ అలాగే గురుకులాలకు సంక్షేమ హాస్టళ్ల కు సొంత నిర్మించి మెస్ కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలనీ అని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు లేకపోవడం చాలా బాధాకరం అన్నారు. ఈ ప్రభుత్వము పాఠశాలలు కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పించి కొత్త భవనాలను నిర్మించాలని కోరారు.ఈ కార్యక్రమంలో హరీష్, సాగర్ మౌటం.శివ కుమార్ మిరియాల్కర్ సంతోష్ రాజేష్ నీవిల్ అభిరామ్ ప్రభాస్ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా స్మార్ట్ కిడ్జ్ క్రీడా సంబురం ప్రారంభం



## – క్రీడా పోటీలు నైపుణ్యాలను పెంచుతాయి... జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్

## – ఆకట్టుకున్న విద్యార్థుల మార్చ్ ఫాస్ట్






**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరం స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో క్రీడా ప్రాంగణంలో శు క్రవారం స్కూల్ స్పోర్ట్స్ మీట్ అట్టహాసంగా ప్రారంభమైంది.తొలుత పాఠశాల విద్యార్థులు ఫ్లాగులతో నిర్వహించిన మార్చ్ ఫాస్ట్ అందరిని ఆకట్టుకుంది. ముఖ్య అతిథి జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్ పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య లు విద్యార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జరిగిన క్రీడా సంబురం ప్రారంభ సభలో ముఖ్య అతిథి లింగాల కమల్ రాజ్ ప్రసంగించారు.ఈ సందర్భంగా లింగాల కమల్ రాజు మాట్లాడుతూ క్రీడా పోటీలు విద్యార్థులలోని క్రీడా నైపుణ్యాలను వెలికితీస్తాయన్నారు. విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంచి వారు ఉన్నతంగా ఎదిగేలా దోహదపడతాయన్నారు.ప్రతి పోటీలో విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో పాల్గొని బహుమతులు సొంతం చేసుకోవాలని కోరారు.స్మార్ట్ కిడ్జ్ లో విద్యార్థులను చదువుతోపాటు క్రీడా సాంస్కృతిక వైజ్ఞానిక అంశాల్లో ప్రోత్సహించడం అభినందనీయం అని కమల్ రాజ్ తెలిపారు.పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థులను ఆల్రౌండర్లుగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు.విద్యార్థుల తల్లిదండ్రులు తమ పాఠశాలకు సంపూర్ణ సహకారాన్ని అందించడం అభినందనీయమని వివరించారు.విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతి ప్రతిభను అన్ని అంశాల్లో వెలికితీయడానికి తమ పాఠశాల నిరంతరం కృషి చేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ముఖ్య అతిథి లింగాల కమల్ రాజ్ జెండా ఊపి క్రీడా పోటీలను ప్రారంభించారు. విద్యార్థులకు కబడ్డీ కోకో హార్డిల్స్ టెన్నికాయిడ్ అథ్లెటిక్స్ లెమన్ స్పూన్ మ్యూజికల్ చైర్ తదితర పోటీలు నిర్వహించారు.ముఖ్య అతిథి లింగాల కమల్ రాజును పాఠశాల యాజమాన్యం శాలువా జ్ఞాపకలతో ఘనంగా సత్కరించారు.

# ఆశా వర్కర్లకు రెండు నెలల పెండింగ్ పారితోషకాలు చెల్లించాలి



**వరంగల్, అక్షిత బ్యూరో:**

తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రెండు నెలల పారితోషికలు ఇవ్వాలని రాష్ట్ర కమిటి పిలుపులో భాగంగా జిల్లా వైద్యాధికారి కార్యాలయ%శీ% ముందు ధర్నా జరిగింది. రెండు నెలల బకాయి వేతనాలు చెల్లించాలని ఏ ఎన్ సి టార్గెట్లను ఎత్తివేయాలని ఫిక్స్ వేతనం ఇవ్వాలని సిఐటియు జిందాబాద్ అంటూ మూడు గంటల పాటు ధర్నా చేశారుఈ ధర్నాను ఉద్దేశించి సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ.. జిల్లాలో పనిచేస్తున్న ఆశ వర్కర్లకు డిసెంబర్,జనవరి రెండు నెలల పారితోషికాలు ఇంకా రాలేదు. గతంలో ప్రతి నెల 2వ తేదీన పారితోషికాలు ఆశా వర్కర్ల అకౌంట్ లో పడేవి. కానీ ఇప్పుడు రెండు నెలలు దాటినా ఆశా వర్కర్లకు నేటికీ పారితోషికాలు అకౌంట్ లో పడలేదు. పారితోషకాలు నెలల తరబడి రాకపోవడంతో కుటుంబం అవసరాల కోసం అప్పు చేసి బతకాల్సిన దుర్భర పరిస్థితికి ఆశా వర్కర్లు వచ్చిందన్నారు. 18 సంవత్సరాల నుండి ఆశ వర్కర్లుగా పనిచేస్తున్న వీరంతా మహిళలు, బడుగు బలహీన వర్గానికి చెందినవారు. వీరికి నేటికీ కనీస వేతనం ఇవ్వడం లేదు,ఫిక్స్ వేతనం కూడా ప్రభుత్వం ఇంకా నిర్ణయం చేయలేదనీ. ప్రభుత్వం చెల్లిస్తున్నవి చాలీచాలని అతి తక్కువ పారితోషికాలు మాత్రమే. ఇవి కూడా సకాలంలో రాకపోవడంతో ఆశాలు అనేక ఆర్థిక ఇబ్బందులకు గురౌతున్నారని రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి 2 నెలల పెండింగ్ పారితోషికాలు తక్షణమే చెల్లించాలని, సమ్మె సందర్భంగా ఆశా వర్కర్లకు గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్యక్రమం లో సిఐటియు రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యురాలు కాసు మాధవి మాట్లాడారు. అనంతరం ఫిబ్రవరి 16వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెకు సంబంధించిన సమ్మె నోటీసును ఏవో కి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు యాకూబీ రజిత శ్రీవాణి రమ పద్మ శోభ శ్వేత పుతిలి గంగ జమున నవమని తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ఆన్లైన్ డేటా ఎంట్రీ త్వరగా పూర్తిచేయాలి...!

## ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలి...!!

## జిల్లా కలెక్టర్ సీహెచ్. శివలింగయ్య...!!!





**జనగామ, అక్షిత ప్రతినిధి:**

శుక్రవారం నాడు, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభయహస్తం కార్యక్రమంలో భాగంగా అరు గ్యారంటీలు మహాలక్ష్మి, పథకం ప్రజాపాలన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి ఆన్లైన్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య అన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకెశ్ కుమార్ ఐఏఎస్ తో కలిసి క్షేత్ర స్థాయిలో విస్తృత పర్యటన చేశారు. జిల్లాలోని స్టేషన్ ఘనపూర్ మండలంలో అర్జీదారుల దరఖాస్తులను పరిశీలించి మాట్లాడారు. అర్జీదారుల సరైన సమాచారాన్ని నమోదు చేయాలన్నారు. ఒకవేళ సమాచారం తప్పైనట్లైతే మొబైల్ నంబర్ ద్వారా అర్జీదారులతో మాట్లాడి సరైన సమాచారం తీసుకొని నమోదు చేయాలని తెలిపారు. అనంతరం చిల్పూర్ మండలంలోని చిన్న పెండ్యాల గ్రామంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మహాలక్ష్మీ పథకం కింద గ్యాస్ కనెక్షన్ ల నమోదు వివరాలను తనిఖీ చేశారు. సంబంధిత సిబ్బందితో అర్జీదారుల వివరాలను నమోదు చేయించారు. ఈ మేరకు ఆన్లైన్ డేటా ఎంట్రీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ ఆర్డీఓ రామ్మూర్తి, మండల ప్రత్యేక అధికారి కొర్నెలీస్, ఎంపీడీవో వేణుగోపాల్, ఎంఆర్వో సరస్వతి, ఎంపీవో మధుసూదన్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# యువకులకు క్రీడా సామాగ్రి అందజేత

## యువత క్రీడారంగానికి ముందు ఉండాలన్నదే తన లక్ష్యం

## – గ్రామ మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి గ్రామ యువకులు 30 మందికి క్రీడలలో రాణించడానికి ప్రోత్సాహకంగా క్రీడాకారులకు క్రికెట్ బ్యాట్స్, టీ షర్ట్ , ట్రాక్ ప్యాంట్ మరియు షూస్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక దృఢత్వానికి ఉపయోగపడతాయని తెలియజేశారు అలాగే ఈ యొక్క యువకులు క్రీడలలో రాణించి ఉన్నత స్థానాలు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎడ్ల నరేందర్ రెడ్డి, గంట కరుణాకర్ రెడ్డి, వరికుప్పల భాస్కర్ మరియు కాశీరాం గారు పాల్గొన్నారు.

# పీవీకి భారతరత్న తెలంగాణకు గర్వకారణం

## మరిపెడ మండల బిజెపి అధ్యక్షులు బింగి రమేష్ యాదవ్

**మరిపెడ అక్షిత ప్రతినిధి:–**



భారత ప్రభుత్వం మాజీ ప్రధాని తెలుగు తేజం తెలంగాణ బిడ్డ స్వర్గీయ పీవీ నరసింహారావు దేశ అత్యున్నత పురస్కారం భారత రత్న ప్రకటించడం పై బీజేపీ మరిపెడ మండల బిజెపి అధ్యక్షుడు బింగి రమేష్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బింగి రమేష్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నుండి ప్రధానిగా పని చేసిన పీవీ నరసింహారావు దేశంలో మొదటి ఆర్థిక సంస్కరణలు తెచ్చి దేశ ఆర్థిక వ్యవస్థ ను పటిష్టం చేసారని ఆయన చదువుకునే రోజుల్లో అప్పటి నిజాం సర్కారుకు వ్యతిరేకంగా వందే మాతర ఉద్యమం చేసారని అలాంటి వ్యక్తి చనిపోతే కనీసం కాంగ్రెస్ పార్టీ ఆయన భౌతికకాయాన్ని కాంగ్రెస్ కార్యాలయంలోకి రానివ్వలేదని మరియు ఢిల్లీలో అంత్యక్రియలకు స్థలం ఇవ్వలేరని విమర్శించారు. ప్రస్తుతం భారత ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వం భారత రత్న ప్రకటించడం తెలుగు వారి ఆత్మగౌరవానికి దక్కిన గౌరవం అని పేర్కొన్నారు.

# కనకబండి శీతరాములు ను పరామర్శించిన సిపిఐ నాయకులు

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం బైరవునిపల్లి గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు ఖమ్మం జిల్లా సిపిఐ కౌన్సిల్ సభ్యుడు ఇటీవల కాలంలో హైదరాబాద్ లో కాలుకు సర్జరీ చేయించుకుని బైరవునిపల్లి వచ్చిన సందర్భంగా వారి ఇంటి వద్ద నేలకొండపల్లి మండల సిపిఐ సహాయ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు నేలకొండపల్లి మండల రైతు సంఘం కార్యదర్శి బాగం నరసింహారావు మండల కౌన్సిల్ సభ్యుడులు చావా కోటేశ్వరరావు భూక్యా వెంకటేశ్వరరావు మేకల పుల్లయ్య తదితరులు పరామర్శించి యోగ క్షేమములు అడిగి తెలుసుకున్నారు.త్వరగా కోలుకొని ప్రజా ఉద్యమాలలో పాల్గొనాలని ఆకాంక్షించారు.

# ఖాతాదారుల శ్రేయస్సే సుధా బ్యాంక్ ప్రధాన లక్ష్యం

**కోదాడ అక్షిత ప్రతినిధి**

ఖాతాదారుల శ్రేయస్సుకు సుధా బ్యాంకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి. గణేష్ అన్నారు. శుక్రవారం బ్యాంకులో కోదాడకు చెందిన బూర్గుల. లక్ష్మి 2022లో నాలుగు లక్షల రూపాయల రుణం తీసుకుని చెల్లిస్తుండగా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. నాడు రుణం మంజూరు సమయంలో బ్యాంకు మేనేజ్ మెంట్ మరియు మేనేజర్ ఖాతాదారుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బీమా సౌకర్యం కల్పించడం జరిగింది.మిగిలిన రుణం చెల్లించాల్సిన అవసరం లేకుండా ఇన్సూరెన్స్ సంస్థ నుండి మంజూరు అయిన మూడు లక్షల యాభై నాలుగు వేల రూపాయల చెక్కును లక్ష్మీ భర్త శ్రీనివాసరావుకు అందజేశారు. సుధా బ్యాంకు కల్పించే సేవలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ రవికుమార్, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily
సంపుటి : 14 సంచిక : 167 | శనివారం 10, ఫిబ్రవరి 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8, + ట్యాబ్ 8 వెల : రూ.5.00

AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

BHUVI Alkaline Water
Extra Hydrating than other water
Restores Ph balance in the body
Help's reduce signs of aging
increases Energy levels.
For Franchise Contact :
Cell : 9440469321 | 9010879980
6281201142 | 9959623321




# బిఆర్ఎస్, బిజేపి స్నేహం

## సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

కేటీఆర్‌ను సీఎం చేసేందుకే కేసీఆర్.. ప్రధాని నరేంద్ర మోదీ వద్దకు వెళ్లారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ స్నేహంపై అసెంబ్లీలో శుక్రవారం రేవంత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆయన మాట్లాడుతూ కేసీఆర్ సొంత పార్టీ నేతలకు కూడా ముఖ్యమైన విషయాలు చెప్పరన్నారు. బీఆర్ఎస్ నేతలకు అనుమానం ఉంటే.. తన దగ్గరకు వచ్చి కలిస్తే అన్ని వివరిస్తానని తెలిపారు. కేసీఆర్ సీఎంగా ఉండగా కొంత మంది మంత్రులు అవిశ్వాసం ప్రకటించి.. కేటీఆర్‌ను సీఎం చేయాలని చూశారన్నారు.

ఈ ఒత్తిడి తట్టుకోలేక కేసీఆర్ మోదీ దగ్గరకు వెళ్లి కేటీఆర్‌ను సీఎం చేస్తానని, అందుకు అనుమతి ఇవ్వాలని ప్రధానిని కోరారని తెలిపారు. ఈ విషయాన్ని మోదీనే స్వయంగా వెల్లడించారని గుర్తు చేశారు. మోదీ తీసుకువచ్చిన చట్టాలకు బీఆర్ఎస్ మద్దతు తెలిపిందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ శాసనమండలిలో తీవ్ర గందరగోళం నెలకొంది. శాసనమండలి సభ్యులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని.. వెంటనే ఆయన క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు డిమాండ్ చేశారు. సభా మర్యాదలను కాపాడాల్సిన ముఖ్యమంత్రి.. సభ్యుల గురించి అగౌరవంగా మాట్లాడటం సరికాదన్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ సభ్యులు పోడియంలోకి దూసుకెళ్లి ఆందోళన చేశారు. దీంతో సభను శాసనమండలి చైర్మన్ పది నిమిషాల పాటు వాయిదా వేశారు.



# పీవీ నర్సింహారావు, చరణ్‌సింగ్, స్వామినాథన్‌లకు భారత రత్న..

**న్యూఢిల్లీ,అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ ముద్దుబిడ్డకు అరుదైన గౌరవం దక్కింది. మా ఓజీ ప్రధాని పీవీ నర్సింహారావుకు భారతరత్నను ప్రకటించారు. పీవీ నర్సింహారావుతో పాటు మరో మాజీ ప్రధాని చౌదరి చరణ్‌సింగ్, వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్‌కు కూడా కేంద్రం ఇవాళ భారత రత్న అవార్డును ప్రకటించంది. పీవీ నర్సింహారావుకు భారతరత్న ఇవ్వడం పట్ల ప్రధాని మోదీ సంతోషం వ్యక్తం చేశారు. పీవీ ఓ మేధావి అని, రాజనీతజ్ఞుడు అని తన ఎక్స్ అకౌంట్‌లో మోదీ కీర్తించారు. విభిన్న హోదాల్లో నర్సింహారావు పనిచేసినట్లు వెల్లడించారు. మరో మాజీ ప్రధాని చౌదరీ చరణ్ సింగ్‌కు కూడా భారతరత్న ఇచ్చి తమ ప్రభుత్వం గౌరవించిందన్నారు.



# విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యం: కేజ్రీవాల్

వివరాలు 8లో..



# సమ్మక్క సారలమ్మకు రేవంత్ బంగారం సమర్పణ

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

అసెంబ్లీ కమిటీ హాలులో ఆన్‌లైన్ ద్వారా మేడారం సమ్మక్క–సారక్కలకు నిలువెత్తు బంగారం సమర్పించే కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్, ఇతర అధికారులు హాజరయ్యారు. తన మనవడు రియాన్ష్‌కు నిలువెత్తు బంగారాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆన్‌లైన్ ద్వారా సమర్పించారు. ఇక పొంగులేటి శ్రీనివాసరెడ్డి వచ్చేసి తన మనవరాలి నిలువెత్తు బంగారాన్ని ఆన్ లైన్ ద్వారా సమర్పించారు. మేడారం జాతరకు వెళ్లలేని భక్తుల కోసం అమ్మవార్లకు ఇచ్చే నిలువెత్తు బంగారాన్ని సమర్పించే సదుపాయాన్ని ప్రభుత్వం కల్పించింది.



# పీవీ భారత రత్నపై రేవంత్ రెడ్డి ట్వీట్..!

**హైదారాబాద్,అక్షిత ప్రతినిధి :**

మాజీ ప్రధాని తెలంగాణ ముద్దుబిడ్డ పీవీ నరసింహారావుకి భారతరత్న ఇవ్వడం మీద తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఒక పోస్ట్ చేసారు. ట్విట్టర్ వేదికగా ఆయన స్పందించారు. తెలుగు జాతి కీర్తి ప్రతిష్ఠల్ని ఆకాశమంత ఎత్తున ఎగరేసిన మన తెలంగాణ బిడ్డ మాజీ ప్రధాని ఆర్థిక మేధావి బహుభాషా కోవిదుడు అయిన నరసింహరావు భారతరత్న దక్కడం గర్వించదగ్గ విషయమని సీఎం రేవంత్ రెడ్డి పోస్ట్ చేశారు. తెలంగాణ బిడ్డలుగా మనందరి గుండెల్లో ఆనందం ఉప్పొంగే క్షణం అని అన్నారు.

# మండలిలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీల నిరసన..

## సీఎం రేవంత్ క్షమాపణ చెప్పాలని డిమాండ్

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**



మండలి సభ్యులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ లు డిమాండ్ చేశారు. కౌన్సిల్ పోడియం వద్ద నిరసనకు దిగారు. నల్ల కండువాలతో నిరసన తెలిపారు. దీంతో కౌన్సిల్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సభను పది నిమిషాలపాటు వాయిదావేశారు. ఈ సందర్భంగా సీఎంపై వచ్చిన ఫిర్యాదును అసెంబ్లీ సెక్రటరీకి పంపినట్లు మండలి చైర్మన్ తెలిపారు. కాగా, మండలి సభ్యులను ముఖ్యమంత్రి అవమాన పరిచారని ఎమ్మెల్సీ భాను ప్రసాద్ అన్నారు. వెంటనే క్షమాపనలు చెప్పాలన్నారు. సభా గౌరవ మర్యాదలను కాపాడాల్సిన ముఖ్యమంత్రి అలాంటి వ్యాఖ్యలు చేయకూడదన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ మోతె శోభన్ రెడ్డి సభలోకి నల్ల కండువాలను తీసుకొస్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. నల్ల కండువాల వేసుకొని రావడానికి వేల్లేదని నిలువరించారు. దీంతో ఎమ్మెల్సీలకు, మార్షల్స్ మధ్య వాగ్వాదం చోటుచేసుకున్నది. నిరసన తెలపడం తమ హక్కని, కావాలంటే సస్పెండ్ చేసుకోవాలంటూ ఎమ్మెల్సీలు భాను ప్రసాద్, శోభన్ రెడ్డి, తాతా మధు, మహమూద్ అలీ సభలోకి వెళ్లిపోయారు.

# ఆటోడ్రైవర్లకు ఏడాదికి రూ.12 వేలు - మంత్రి దుద్దిళ్ల



**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

ఆటో డ్రైవర్ల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అసెంబ్లీలో వెల్లడించారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా భారాస ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పలు ప్రశ్నలు లేవనెత్తారు. దీనికి మంత్రి శ్రీధర్ బాబు సమాధానమిస్తూ చిన్నచిన్న సమస్యలు వస్తాయనే మేనిఫెస్టోలో ఆటో కార్మికులకు కాంగ్రెస్ పార్టీ అభయమిచ్చిందన్నారు. ఏడాదికి రూ. 12 వేలు అందజేస్తామని హామీ ఇచ్చామని తెలిపారు. ఈ మాటకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని.. వచ్చే బడ్జెట్‌లో దీనిని కచ్చితంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు."రాష్ట్ర ఆర్థిక ప్రగతి విషయంలో ఎలాంటి భేషజాలు లేవు. అభివృద్ధి అనేది నిత్యం కొనసాగుతుంది.



# పీవీకి భారత రత్న రావడం తెలంగాణ ప్రజలకు దక్కిన గౌరవం

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ ముద్దుబిడ్డ, మాజీ ప్రధాని పీవీ నర్సింహారావుకు అరుదైన గౌరవం దక్కింది. దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న వరించింది. పీవీ నర్సింహారావుతో పాటు మరో మాజీ ప్రధాని చౌదరి చరణ్‌సింగ్, వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్‌కు కూడా కేంద్రం భారత రత్న పురస్కారాన్ని శుక్రవారం ప్రకటించింది. దీంతో పురస్కార గ్రహీతలకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. పీవీకి భారత రత్న ప్రకటించడంపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హర్షం వ్యక్తం చేశారు.

# సీఎం రేవంత్ రెడ్డికి సుప్రీంకోర్టు నోటీసులు..



వివరాలు 2లో..

# ఇంకా అధికారంలో ఉన్నట్లే బీఆర్ఎస్ నేతల ఫీలింగ్..: మంత్రి పొన్నం



వివరాలు 2లో..

# మోదీ అలా చెప్పారనే ఆయన కులం గురించి మాట్లాడుతున్నారు



వివరాలు 2లో..

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

సంపాదకీయం...

# ప్రకృతి ఆగ్రహం



చిలీ అడవుల్లో భారీ అగ్నికీలలు చెలరేగడం ప్రపంచమంతటా చర్చనీయాంశంగా మారింది. గత శుక్రవారం ఒక చిన్న కార్చిచ్చుగా ప్రారంభమైన మంటలు ఆ దేశపు మధ్య, దక్షిణ భాగంలోని 43 వేల హెక్టార్లలో విస్తరించి ఉన్న 90కి పైగా అడవులను భస్మీపటలం చేశాయి. అటవీ ప్రాంతాల నుండి జనసమ్మర్ధం ఉన్న నగరాలకు కూడా మంటలు వ్యాపించడంతో మృతుల సంఖ్య రోజురోజుకీ పెరుగుతోంది. మంగళవారం సాయంత్రానికి 131 మంది మరణించారని, మరో 370 మంది ఆచూకీ లభించడం లేదని చిలీ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. దట్టమైన పొగ, ధూళి వ్యాపించి ఉండటంతో వాస్తవ నష్టం అంచనా వేయడం అసాధ్యంగా ఉందని ఆ దేశాధ్యక్షుడు గాబ్రియెల్ బోరిక్ చెప్పడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ప్రమాద తీవ్రతను, అది వ్యాపించిన వేగాన్ని దృష్టిలో పెట్టుకుంటే పెద్ద సంఖ్యలో మూగజీవాలు కూడా ప్రాణాలు కోల్పోయి ఉంటాయని భావిస్తున్నారు. పర్యావరణానికి, జీవావరణానికి సంభవించిన నష్టం అంచనా వేయడం ఇప్పుడప్పుడే సాధ్యం కాదని వాతావరణ నిపుణులు అంటున్నారు.

చిలీకి కార్చిచ్చులు కొత్త కాదు. ప్రతి ఏడాది ఈ సీజన్‌లో అడవులు తగలబడటం సహజమే! కానీ, వాతావరణ మార్పుల కారణంగా చోటుచేసుకుంటున్న పరిణామాలు ఈ తరహా ప్రమాదాల తీవ్రతను, నష్టాన్ని పెంచుతున్నాయి. అధిక ఉష్ణోగ్రతలు, వాటితో పాటే ఏర్పడే తీవ్ర కరువు కారణంగా వాతావరణంలో తేమ ఏమాత్రం లేని స్థితికి చేరడం, అదే సమయంలో అడవులు పూర్తిగా ఎండిపోయి చిన్నపాటి రాపిడే పెను ప్రమాదంగా మారుతోంది. మంటలకు శరవేగంతో వీస్తున్న వేడిగాలులు కూడా తోడు కావడంతో పరిస్థితి భయానకంగా మారుతోంది. తూర్పు పసిఫిక్ మహా సముద్రంలో కొనసాగుతున్న ఎల్‌నినో పరిస్థితులు, ఇటీవలి దశాబ్దాలలో ఎన్నడూ లేనివిధంగా చోటుచేసకున్న తీవ్ర కరువు పరిస్థితులు ఈ ఏడాది అదనం! ఫలితంగా గత దశాబ్ద కాలంలోనే అతి పెద్ద ప్రమాదంగా తాజా కార్చిచ్చు నిలిచింది. గడిచిన ఏడాదంతా వాతావరణ విపత్తులతో నిండిన విషయం తెలిసిందే. ఈ ఏడాదైనా ఆ పరిస్థితుల్లో మార్పు వస్తుందన్న ఆశలకు ప్రారంభంలోనే గండి పడింది. కాలిఫోర్నియాలో ఇటీవలి సంవత్సరాల్లో ఎన్నడూ లేని విధంగా భారీ వర్షాలు కురిశాయి. స్పెయిన్‌లో తీవ్ర కరువు నెలకొంది. చిలీలో కార్చిచ్చులు భయోత్పాతం సృష్టిస్తున్నాయి. మన దేశంలోనూ కొన్ని ప్రాంతాల్లో శీతాకాలంలో ఎన్నడూ లేని విధంగా అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదైనట్టు వార్తలు వచ్చాయి. రానున్న వేసవిలో ఎండలు అత్యంత తీవ్రంగా ఉంటాయన్న హెచ్చరికలు వెలువడుతున్నాయి. వాతావరణ మార్పుల కారణంగా భూమి మీద కొన్ని ప్రాంతాల్లో అసాధారణ రీతిలో ఉష్ణోగ్రతలు పెరుగుతుండగా, మరికొన్ని ప్రాంతాలు తుపాన్లు, వరదలు వంటి విపత్తుల్లో చిక్కుకుంటున్నాయి. భూతాపాన్ని నియంత్రించడం ద్వారానే ఈ తరహా ప్రమాదాలను రూపుమాపగలమని నిపుణులు చెబుతున్నారు. అయితే, కార్పొరేట్ల లాభాల పోటీ ప్రపంచంలో అది సాధ్యమవుతుందా అన్నదే అసలైన ప్రశ్న!ఒక అధ్యయనం ప్రకారం వాతావరణ విపత్తుల కారణంగా గత ఏడాది ప్రపంచ వ్యాప్తంగా 12 వేల మంది మరణించారు. అమెరికాకు చెందిన జార్జిటౌన్ విశ్వవిద్యాలయం కొద్దిరోజుల క్రితం విడుదల చేసిన నివేదికలో గత 20 సంవత్సరాల్లో వాతావరణ మార్పుల కారణంగా ప్రపంచవ్యాప్తంగా 40 లక్షల మంది ప్రాణాలు కోల్పోయినట్టు పేర్కొన్నారు. పరిస్థితి ఇంత ఘోరంగా మారుతున్నా భూ తాపాన్ని నివారించడంలో ప్రపంచ దేశాలు విఫలమవుతుండటం తీవ్ర ఆందోళనకరం! తాజా గణాంకాల ప్రకారం పారిశ్రామిక విప్లవపు పూర్వ సగటు కంటే భూమి దాదాపు 1.2 డిగ్రీల సెల్సియస్ వేడెక్కింది. భూ ఉష్ణోగ్రతలో చోటుచేసుకునే స్వల్ప మార్పు కూడా గణనీయమైన ప్రభావాన్ని చూపుతుందన్న నిపుణుల హెచ్చరికలను ధనిక దేశాలు ఏ మాత్రం ఖాతరు చేయకుండా వాతావరణ విధ్వంసాన్ని కొనసాగిస్తూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో పారిస్ వాతావరణ సదస్సు నిర్దేశించిన రెండు డిగ్రీల సెల్సియస్‌కు భూతాపాన్ని పరిమితం చేయాలన్న లక్ష్యాన్ని అందుకోవడం ప్రశ్నార్థకంగా మారుతోంది. 1.2 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత పెరిగితేనే ఏం జరుగుతుందో చూస్తున్నాం. ఇది మరింత పెరిగితే ప్రకృతి ఆగ్రహం కారణంగా చోటుచేసుకునే విపరిణామాలను తట్టుకోవడం అసాధ్యం. అటువంటి దుస్థితి రాకూడదంటే లాభార్జనకన్నా, విశ్వమానవ కళ్యాణానికి ప్రాధాన్యతనిచ్చే ప్రత్యామ్నాయ విధానాలను అనుసరించడమే మానవాళి ముందున్న మార్గం!

# ఎల్ఐసీ లాభం 9,444 కోట్లు

## అండగా నిలిచిన నికర ప్రీమియం

**న్యూఢిల్లీ,**

ప్రభుత్వరంగ బీమా దిగ్గజం ఎల్ఐసీ అంచనాలకుమించి రాణించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికిగాను సంస్థ రూ.9,444 కోట్ల నికర లాభాన్ని గడించింది. 2022-23 ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.6334 కోట్లతో పోలిస్తే 49 శాతం వృద్ధిని సాధించింది. గత త్రైమాసికంలో ప్రీమియం వసూళ్ల ద్వారా సంస్థకు రూ.1,17,017 కోట్ల ఆదాయం సమకూరడం వల్లనే లాభాల్లో భారీ వృద్ధి నమోదైందని కంపెనీ చైర్మన్ సిద్దార్థ మోహంతీ తెలిపారు. క్రితం ఏడాది ఇది రూ.1,11,788 కోట్లుగా ఉన్నది. అలాగే కంపెనీ మొత్తం ఆదాయం రూ.1,96,891 కోట్ల నుంచి రూ.2,12,447 కోట్లకు చేరుకున్నట్లు బీఎస్ఈకి సమాచారం అందించింది. మరోవైపు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికిగాను రూ.10 ముఖ విలువ కలిగిన ప్రతిషేరుకు రూ.4 మధ్యంతర డివిడెండ్‌ను ప్రకటించింది. మరోవైపు కంపెనీ అసెట్ అండర్ మేనేజ్‌మెంట్(నిర్వహణలో ఉన్న ఆస్తి విలువ-ఏయూఎం) రూ.44.34 లక్షల కోట్ల నుంచి రూ.49.66 లక్షల కోట్లకు చేరుకున్నది. మరోవైపు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొమ్మిది నెలల్లో(ఏప్రిల్ నుంచి డిసెంబర్ వరకు) రూ.3,22,776 కోట్ల ఆదాయంపై రూ. 26,913 కోట్ల లాభాన్ని గడించింది. 58.90 శాతం మార్కెట్ వాటాతో సంస్థ మార్కెట్ లీడర్‌గా కొనసాగుతున్నది.

### టాప్-5లోకి ఎల్ఐసీ..

దేశీయ అత్యంత విలువైన సంస్థల జాబితాలోకి బీమా దిగ్గజం ఎల్ఐసీ కూడా చేరింది. గత కొన్నిరోజులుగా కంపెనీ షేరు ధర ఇబ్బడిముబ్బడిగా పెరుగుతుండటంతో మార్కెట్ విలువ అంతకంతకు పెరుగుతున్నది. దీంట్లోభాగంగానే గురువారం షేరు ధర 6 శాతం లాభపడటంతో కంపెనీ మార్కెట్ విలువ రూ.6.99 లక్షల కోట్లకు చేరుకున్నది. దేశీయ అత్యంత విలువైన సంస్థల జాబితాలో టాప్-5 స్థానాన్ని దక్కించుకున్నది. ఇంట్రాడేలో 9.51 శాతం లాభపడిన కంపెనీ షేరు చివరకు 5.86 శాతం లాభంతో రూ.1,106.25 వద్ద ముగిసింది. అటు ఎన్ఎస్ఈలోనూ 6.46 శాతం ఎగబాకి రూ.1,112 వద్ద స్థిరపడింది. రూ.1,000 కంటే అధికంగా నమోదవడం ఇదే తొలిసారి. దీంతో కంపెనీ మార్కెట్ విలువ రూ.38,740.62 కోట్లు పెరిగి రూ.6,99, 702.87 కోట్లకు చేరుకున్నది. టాప్-5లో కొనసాగుతున్న ఐసీఐసీఐ బ్యాంక్‌ను వెనక్కినెట్టి ఈ స్థానాన్ని ఎల్ఐసీ కైవసం చేసుకున్నది. గత నెలలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బీఐ)ని దాటేసిన ఎల్ఐసీ ఈసారి ఐసీఐసీఐ బ్యాంక్ ర్యాంక్‌ను అధిగమించింది. మే 2022లో స్టాక్ మార్కెట్లోకి లిట్కస్టైన ఎల్ఐసీ..సంస్థలో కేంద్రానికి ఉన్న షేర్లలో 22.13 కోట్ల షేర్లు లేదా 3.5 శాతం వాటాను బహిరంగ మార్కెట్లో విక్రయించింది. ప్రస్తుతం సంస్థలో కేంద్రానికి 96.5 శాతం వాటా ఉన్నది.

# గరిష్ఠ స్థాయిలోనే వడ్డీ రేట్లు

## ద్రవ్యోల్బణం తగ్గేంతవరకూ ఆర్బీఐ వైఖరి ఇదే

## వరుసగా ఆరోసారీ రెపో రేటు యథాతథం

**ముంబై, అక్షిత ప్రతినిధి**

త్వరలో వడ్డీ రేట్లు తగ్గుతాయంటూ రిజర్వ్‌బ్యాంక్ వెల్లడించే సంకేతాల కోసం ఆతృతగా ఎదురుచూస్తున్నవారికి నిరాశే ఎదురయ్యింది. అంతర్జాతీయ అనిశ్చిత పరిస్థితులకు తోడు ద్రవ్యోల్బణం 4 శాతానికి దించాల్సిన అవసరం ఉన్నందున కీలక పాలసీ రేటును యథాతథంగా అట్టిపెడుతున్నట్టు ఆర్బీఐ ప్రకటించింది. రెపో రేటును 6.5 శాతం వద్దే ఉంచడం వరుసగా ఇది ఆరోసారి. అలాగే సమీప భవిష్యత్తులో వడ్డీ రేట్ల పట్ల ఆర్బీఐ వైఖరిని సైతం మార్పు చేయలేదు. మరికొంతకాలం గరిష్ఠస్థాయిలోనే వడ్డీ రేట్లు ఉంటాయని సూచిస్తూ 'విత్‌డ్రాయిల్ ఆఫ్ అకామిడేషన్' (కఠిన ద్రవ్య విధానం) వైఖరిని కొనసాగిస్తామని పేర్కొంది. మూడు రోజుల ద్రవ్య పరపతి విధాన సమీక్ష అనంతరం మానిటరీ పాలసీ కమిటీ (ఎంపీసీ) నిర్ణయాల్ని గవర్నర్ శక్తికాంత దాస్ గురువారం వెల్లడించారు. తాజా పాలసీలో ఆరుగురు ఎంపీసీ సభ్యుల్లో ఐదుగురు అనుకూలంగా ఓటు వేయగా, ఒక్కరు వ్యతిరేకంగా వేశారు.

స్థూల ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో పాలసీ రెపో రేటును యథాతథంగా ఉంచాలి.

ద్రవ్యోల్బణం 4 శాతం లక్ష్యానికి దిగివచ్చేంతవరకూ ఆర్థికాభివృద్ధికి మద్దతు ఇస్తూనే 'విత్‌డ్రాయిల్ ఆఫ్ అకామిడేషన్'పై దృష్టి నిలపాలి.

పలు దఫాలుగా పెంచిన పాలసీ రేటు ఇంకా ఆర్థిక వ్యవస్థలోకి పూర్తిగా మళ్లలేదు.

2024-25 సంవత్సరంలో జీడీపీ వృద్ది 7 శాతం, రిటైల్ ద్రవ్యోల్బణం 4.5 శాతం ఉంటుందని అంచనా.

2023-24లో రిటైల్ ద్రవ్యోల్బణం 5.4 శాతం, క్యూ4లో 5 శాతంగా అంచనా. వచ్చే ఆర్థిక సంవత్సరం రుతుపవనాలు సాధారణంగా ఉంటే 4.5 శాతానికి తగ్గుతుంది. 2024-25 క్యూ1లో 5 శాతం, క్యూ2లో 4 శాతం, క్యూ3లో 4.6 శాతం, క్యూ4లో 4.7 శాతంగా అంచనా.

తరచూ ఆహారోత్పత్తుల ధరలు పెరగడంతో ద్రవ్యోల్బణం దిగిరావడం లేదు. -4 శాతానికి ద్రవ్యోల్బణాన్ని తగ్గించాలన్న లక్ష్యానికి ఎంపీసీ కట్టుబడి ఉంది.

పెట్టుబడుల డిమాండ్, ఆశావహ వ్యాపార సెంటిమెంట్, వినియోగదారుల విశ్వాసం పెరగడం వంటి అంశాలతో దేశంలో ఆర్థిక కార్యకలాపాలు చురుగ్గా సాగుతున్నాయి.

వచ్చే సమీక్ష ఏప్రిల్ 3-5 వరకు

2024-25లోవృద్ధిరేటు 7 శాతమే

వచ్చే ఆర్థిక సంవత్సరం (2024-25) దేశ జీడీపీ వృద్ధిరేటు 7 శాతంగానే ఉండొచ్చని ఆర్బీఐ అంచనా వేసింది. ఈ ఆర్థిక సంవత్సరం (2023-24) 7.3 శాతంగా ఉంటుందని జాతీయ గణాంకాల కార్యాలయం (ఎన్ఎస్‌వో) అంచనా వేస్తున్నది. దీంతో రాబోయే ఆర్థిక సంవత్సరం కొంత ఇబ్బందికర పరిస్థితులేనన్న సంకేతాలు కనిపిస్తున్నాయి. నిజానికి గత ఆర్థిక సంవత్సరం (2022-23)లోనూ దేశ వృద్ధిరేటు 7.2 శాతంగా నమోదైంది. కానీ ఆర్బీఐ తాజా అంచనాలతో జీడీపీ మరింత క్షీణిస్తుందని అర్థమవుతున్నది.భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, సరఫరా మార్గాలకు ఆటంకం ఏర్పడటం, అంతర్జాతీయ ఫైనాన్షియల్ మార్కెట్ల ఒడిదుడుకులు ఆర్థికాభివృద్ధికి రిస్క్‌గా భావిస్తున్నాం.




# భారీ నష్టాల్లో స్టాక్ మార్కెట్లు

## సెన్సెక్స్ 724 పాయింట్లు పతనం

**ముంబై,**

స్టాక్ మార్కెట్లకు రిజర్వు బ్యాంక్ నిర్ణయం రుచించలేదు. ఇప్పట్లో వడ్డీరేట్లను తగ్గించే అవకాశాలు లేకపోవడంతో బ్యాంకింగ్, వాహన రంగ షేర్లు కుదేలయ్యాయి. అంతర్జాతీయ అనిశ్చిత పరిస్థితులకు తోడు ద్రవ్యోల్బణాన్ని తగ్గించడానికు తమ మొదటి ప్రాధాన్యత అని ప్రకటించడం మదుపరులపై బాంబుపడినట్టు అయింది. దీంతో ఇప్పట్లో వడ్డీరేట్లు తగ్గించే అవకాశాలు లేకపోవడంతో మదుపరులు అమ్మకాలకు మొగ్గుచూపారు. ఫలితంగా ఒక దశలో వెయ్యి పాయింట్ల వరకు నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివర్లో ఈ నష్టాలను తగ్గించుకోగలిగింది. మార్కెట్ ముగిసే సమయానికి 723.57 పాయింట్లు లేదా ఒక్క శాతం నష్టపోయిన సెన్సెక్స్ చివరకు 71,428.43 వద్ద ముగిసింది. మరో సూచీ నిఫ్టీ కూడా 212.55 పాయింట్లు కోల్పోయి 21,717.95 వద్ద స్థిరపడింది.

కుదేలైన వడ్డీరేట్లకు సంబంధించిన షేర్లు

వడ్డీరేట్లు గరిష్ఠ స్థాయిలోనే ఉంటాయన్న ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ వ్యాఖ్యలతో బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, వాహన, రియల్టీ, కమోడిటీ రంగ షేర్లు తీవ్ర ఒత్తిడికి గురయ్యాయి. వరుసగా ఆరోసారి సెంట్రల్ బ్యాంక్ వడ్డీరేట్లను యథాతథంగా ఉంచుతూ తీసుకున్న నిర్ణయం మార్కెట్లను అమ్మకాలవైపు నడిపించాయి. అత్యధికంగా ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ 3.74 శాతం తగ్గగా, కొటక్ మహీంద్రా బ్యాంక్ 3.53 శాతం, ఐసీఐసీఐ బ్యాంక్ 3.34 శాతం, యాక్సిస్ బ్యాంక్, ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్, ఫెడరల్ బ్యాంక్‌లు దిగువకు పడిపోయాయి. బీఎస్ఈ బ్యాంకింగ్ సూచీ 1.80 శాతం తగ్గింది. వీటితోపాటు వాహన రంగ షేర్లు మూడు శాతం వరకు కోల్పోగా..రియల్టీ రంగ సూచీలు నాలుగు శాతం వరకు నష్టపోయాయి.

ఎఫ్ఎంసీజీ, బ్యాంకింగ్, వాహన రంగ షేర్లు మదుపరులను ఆకట్టుకోలేకపోయాయి. మూడో త్రైమాసికంలో ఎఫ్ఎంసీజీ రంగ సంస్థలు నిరాశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించడం, ముఖ్యంగా అమ్మకాలు పడిపోవడం కూడా సూచీలు తగ్గడానికి ప్రధాన కారణం.

వినోద్ నాయర్, జియోజిట్ ఫైనాన్షియల్ సర్వీసుల హెడ్

ఐటీసీ 4% తగ్గి టాప్ లూజర్‌గా నిలిచింది.



అలాగే కొటక్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, నెస్లె, ఇండస్‌ఇండ్ బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్, బజాజ్ ఫైనాన్స్‌లు రెండు శాతానికి పైగా మార్కెట్ వాటాను కోల్పోయాయి.

మహీంద్రా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఏషియన్ పెయింట్స్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఎల్‌అండ్‌టీ, మారుతి, బజాజ్ ఫిన్‌సర్వ్, విప్రో, టాటా మోటర్స్, టైటాన్, టెక్ మహీంద్రా, టాటా స్టీల్, హెచ్‌యూఎల్, ఇన్ఫోసిస్‌లు నష్టపోయాయి.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 3.54 శాతం పెరిగి టాప్ గెయినర్‌గా నిలిచింది

దీంతోపాటు పవర్‌గ్రిడ్, టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, ఎయిర్‌టెల్, రిలయన్స్, సన్‌ఫార్మా, ఎన్‌టీపీసీలు పెరిగాయి.

మార్కెట్లో 2,204 షేర్లు పతనమవగా, 1,636 షేర్లు లాభపడ్డాయి. కానీ, 105 షేర్లు యథాతథంగా నిలిచాయి.

రంగాలవారీగా చూస్తే ఎఫ్ఎంసీజీ రంగ షేర్లు 2 శాతం నష్టపోగా, బ్యాంకింగ్ 1.80 శాతం, ఆర్థిక సేవలు 1.46 శాతం, కమోడిటీల 1.13 శాతం షేర్లు పడిపోయాయి.

# ఎంత గుండుధైర్యం!

హైదరాబాద్, అక్షిత ప్రత్యేక ప్రతినిధి :

'తల నీలాలు ఇవ్వమని ఏ దేవుడూ అడగడు. ఇచ్చినా, ఏం చేసుకుంటాడు? నిజంగా ఇచ్చే మనసుంటే పరమాత్మకు ఇంకేమైనా సమర్పించండి. జుట్టును మాత్రం క్యాన్సర్ బాధితులకు ఇవ్వండి' అని పిలుపునిస్తారు ద్రోణంరాజు ఛాయ. కేశదానాన్ని ఆమె ఓ ఉద్యమంలా జనంలోకి తీసుకెళ్తున్నారు. అసలైన అందం జుట్టులో లేదని, మరొకరి కోసం ఆ జడను త్యాగం చేయడంలో ఉన్నదని తోటి స్త్రీలకు వివరిస్తున్నారు.అమ్మాయి అందం జడలోనే ఉందంటారు. నేనూ ఆ మాటే నమ్మాను. చిన్నప్పుడు నాకు కూడా పొడవాటి జుట్టు ఉండేది. ముచ్చటగా జడ గంటలు కట్టుకుని, ఇష్టంగా పూలు పెట్టుకునేదాన్ని, అటూ ఇటూ కదిలే వాలుజడను చూసుకుని మురిసిపోయేదాన్ని. నాకు



ఇద్దరు ఆడపిల్లలు. వాళ్లకూ జడ అల్లి ముస్తాబు చేసేదాన్ని. వ్యాధి దుష్ప్రభావంతో, కీమో ప్రభావంతో జుట్టు కోల్పోయిన క్యాన్సర్ బాధితులను చూసిన తర్వాత.. నా అభిప్రాయం పూర్తిగా మారిపోయింది. ఆరేండ్ల క్రితం మా అమ్మ రుక్మిణికి రొమ్ము క్యాన్సర్ వచ్చింది. అప్పటికి ఆమెకు ఎనభై ఏండ్లు. చికిత్స కోసం బెంగళూరులోని ఓ పెద్ద హాస్పిటల్‌కు తీసుకెళ్లాం. సర్జరీ చేశారు. కీమోథెరపీ అవసరం పడొచ్చేమో అన్నారు. రేడియేషన్ చాలని, ఈ వయసులో కీమోథెరపీతో ఆమెను బాధపెట్టడం ఇష్టం లేదనీ చెప్పాం. వీలైతే కీమోకు ప్రత్యామ్నాయం చూడమని అడిగాం. జుట్టు రాలిపోతుందనే ఉద్దేశంతోనే మేము కీమోథెరపీ వద్దనుకుంటున్నామని అక్కడి డాక్టర్లు భావించారు. ఆ మాటలు నా మనసుకు గుచ్చుకున్నాయి. చికిత్సలు పూర్తయిన తర్వాత అమ్మను హైదరాబాద్ పంపాను. తనకు కీమో అవసరం రాలేదు.

### అందరి కోసం

అమ్మ వైద్యం కోసం హాస్పిటల్‌కు వెళ్తున్నప్పుడు చాలామంది క్యాన్సర్ బాధితులను గమనించే దాన్ని. ముఖమంతా పాలిపోయి, జుట్టంతా రాలిపోయి, బక్కచిక్కిపోయి నిరాశగా కనిపించేవారు. జుట్టు రాలిన విషయం ప్రపంచానికి తెలియడం ఇష్టంలేక.. స్కార్ఫ్ తలకు చుట్టుకునేవారు. మా అమ్మాయి శ్రావ్య క్యాన్సర్ బాధితులకు కౌన్సెలింగ్ చేస్తుంది. దీంతో వాళ్ల కష్టాలు పరోక్షంగా తెలిసేవి. మరింత లోతుగా అర్థం చేసుకునేందుకు నా వంతు రీసెర్చ్ చేశాను.'గ్రీన్ ట్రెండ్స్' అనే సంస్థ చెన్నైలోని అడయార్ క్యాన్సర్ హాస్పిటల్ రోగులకు విగ్గులు అందిస్తుందని ఎవరో చెప్పారు. వాళ్లకు ఫోన్ చేసి నా జుట్టు దానం చేస్తానని చెప్పాను. అలా వరుసగా రెండేండ్లు ఇచ్చాను. 2021లో బెంగళూరు నుంచి హైదరాబాద్ వచ్చాను. చెన్నైలో గ్రీన్ ట్రెండ్స్‌లా, ఇక్కడ ఎవరైనా పని చేస్తున్నారా అని వెదికాను. శివ అనే అబ్బాయి గురించి తెలిసింది. తనకు (96664 06586) ఫోన్ చేశాను. 'ఓసారి వచ్చి నా కార్యక్రమాలు చూడండి' అన్నాడు. నిరుపేద క్యాన్సర్ రోగుల కోసం శివ చేస్తున్న ప్రయత్నాలు నాకు బాగా నచ్చాయి. వాళ్లకు క్యాన్సర్ చికిత్సకే డబ్బులు ఉండవు. విగ్గులు ఎక్కడి నుంచి కొంటారు? తన వరకూ రాలేని పేదల దగ్గరికి తానే వెళ్లి విగ్గులు అందిస్తాడు. అతణ్ని మనసారా అభినందించి, 'ఇక నుంచి నా జుట్టు నీకు దానం చేస్తాను. ఎవరో ఒకరికి ఉపయోగపడితే చాలు' అని చెప్పాను.

### అందులోనే దైవత్వం

మా కుటుంబంలో ఆడపిల్లలకు పుట్టు వెంట్రుకలు తీయించరు. ఏవైనా మొక్కులుంటేనే తలనీలాలు ఇస్తారు. దీంతో ఎప్పుడూ గుండు గీయించుకోలేదు. క్యాన్సర్ బాధితుల కోసం తొలిసారి గీయించుకున్నప్పుడు.. 'అదేమిటే, ఈ వయసులో జుట్టు తీసేస్తున్నావ్?' అని ఆక్షేపించింది అమ్మ.



'అమ్మా! తిరుపతిలో ఇస్తే ఇలా అంటావా?' అని సూటిగా అడిగాను. 'దేవుడికిస్తే ఎందుకు అంటాను?' అన్నది.'ఈ సేవ నాకు పవిత్రమైంది, ఇదే నా దైవం' అని స్థిరంగా చెప్పాను. మా ఇంట్లో అందరూ మెచ్చుకున్నారు. నాన్న బాగా సపోర్ట్ చేశాడు. బతికినంత కాలం, జుట్టు పెరిగినంత కాలం.. దానం చేయాలని నిర్ణయించుకున్నాను.ఏడాదిన్నరలో జుట్టు భుజాల దాకా పెరిగింది. నాలుగో సారి మళ్లీ దానం చేశాను. ఈ సారి కూడా గుండే. చూసినవాళ్లు 'తిరుపతి వెళ్లారా?' అని అడిగారు. 'లేదు. క్యాన్సర్ పేషెంట్లకు దానం చేశాను' అని చెప్పాను. జుట్టును కూడా దానం చేయవచ్చని చాలామందికి తెలియదు. తెలిశాక, కొందరు స్వచ్ఛందంగా ముందుకొచ్చారు.కొందరు శివకు ఆర్థిక సాయం చేశారు. తాజాగా, 'షో ఆఫ్ సాలిడారిటీ' కార్యక్రమంలో అయిదో సారి దానం చేశాను. నా జుట్టుతోనే పూర్తి విగ్గు తయారు కాదు. నాలాంటి నలుగురు దానం చేస్తేనే ఒకరి అవసరం తీరుతుంది. కాబట్టి జుట్టు దానం గురించి ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నాను. దానం చేయదలిస్తే నన్ను సంప్రదించమని చెబుతున్నాను. మా అమ్మ 83 ఏండ్ల వయసులోనూ ఎంతో సంతోషంగా ఉంది. నేనూ తృప్తిగా ఉన్నాను. మాలా ఇంకొందరు సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నాను. బోల్డ్ ఈజ్ బ్యూటిఫుల్!

### మరపురాని జ్ఞాపకం

ఓసారి పుణె వెళ్లాను. ఓ రెస్టారెంట్‌లో 19 ఏండ్ల అమ్మాయి మా ఎదురుగా ఉన్న టేబుల్ దగ్గర కూర్చుంది. తన దగ్గరికి వెళ్లి, 'నువ్వు చాలా అందంగా ఉన్నావు' అని చెప్పాను. 'లేదండీ. నాకు బ్లడ్ క్యాన్సర్. కీమోతో జుట్టంతా పోయింది' అని బాధపడుతూ చెప్పింది. 'మరి, మీ జుట్టుకు ఏమైంది? అని నన్ను ప్రశ్నించింది. 'నేను మీలాంటి వాళ్ల కోసం దానం చేశాను' అనగానే, ఆ అమ్మాయి కంట బొటబొటా కన్నీళ్లు .

# ప్రాజెక్టుల అప్పగింత.. సమస్యలు

హైదరాబాద్, అక్షిత ప్రత్యేక ప్రతినిధి :

కృష్ణానదిపై నిర్మించిన నీటిపారుదల ప్రాజెక్టులు, సంబంధిత ఇతర వ్యవస్థలను రాష్ట్ర ప్రభుత్వం కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ)కి అప్పగించడంతో తెలంగాణలో మరోసారి ఈ కృష్ణానదికి సంబంధించి కొన్ని సున్నిత పరిస్థితుల వల్ల (ఉదాహరణకు పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్ నిర్వహణ, కొత్త ఎత్తిపోతల పథకాలు, వీటి ద్వారా విద్యుత్తు తయారీ) పరిస్థితి సంక్లిష్టంగా తయారైంది. అందువల్ల ప్రస్తుతానికి



అంశం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టం – 2014 కింద భారత ప్రభుత్వం కేఆర్ఎంబీ పరిధిపై (ఎస్‌వో 2042 ఈ తేదీ 2021 జూలై 15) ఉత్తర్వులు జారీచేసింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కృష్ణానదిపై నిర్మించిన దాదాపుగా అన్ని అంతర్రాష్ట్ర ప్రాజెక్టుల నిర్వహణ కేఆర్ఎంబీ చూసుకుంటుందని తెలియజేసింది. గోదావరి నదిపై ఉన్న ప్రాజెక్టులపై కూడా ఈ తరహా ఏర్పాటు ఉంది.కృష్ణా, గోదావరి నదులు రెండింటికీ బోర్డుల ద్వారా నిర్వహణ అనే ప్రత్యేక పరిస్థితి ఉంది. నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు రెండు రాష్ట్రాల్లో అటుసగం, ఇటుసగం అన్నట్టుగా ఉండటం వల్ల సమస్య కొంచెం తీవ్రంగా ఉంది. అంతేకాకుండా మనం కృష్ణా ప్రాజెక్టులపైనే దృష్టి సారిద్దాం. అయితే నేడోరేపో గోదావరి ప్రాజెక్టులపై కూడా ఆలోచించాల్సి ఉంటుంది.

గెజిట్ నోటిఫికేషన్ వెలువడగానే కేఆర్ఎంబీకి ప్రాజెక్టుల అప్పగింతకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమ్మతి తెలిపింది. కానీ, తెలంగాణ అందుకు నిరాకరించింది. రెండు రాష్ట్రాల మధ్య నదీజలాల కేటాయింపులు తేలకపోవడాన్ని దీనికి కారణంగా చూపింది తెలంగాణ సర్కార్. నోటిఫై చేసిన ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించడం వల్ల తలెత్తే సమస్యలు ఏమిటి? వాటి పర్యవసానాలు ఎలా ఉంటాయి? అనేది కూడా చర్చనీయాంశమే. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సంబంధిత నిబంధనల్లో ప్రాజెక్టుల పూర్తి జాబితా లేకపోవడం, కొత్త ప్రాజెక్టుల నిర్మాణానికి సంబంధించి కఠినమైన నియమ, నిబంధనలు చేర్చకపోవడం, ప్రస్తుతం కొనసాగుతున్న ప్రాజెక్టులపై సందిగ్ధం నెలకొనడం ఈ సమస్యలన్నిటికీ మూలకారణం. చేపట్టాల్సిన చర్యల క్రమాన్ని, ముఖ్యంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య నీటివాటాల పంపిణీని చట్టం నిర్లక్ష్యం చేసింది. పైగా బోర్డులకు ప్రతిపాదించిన వ్యవస్థాపరమైన ఏర్పాట్లు నిర్వహించాల్సిన కార్యభారంతో పోలిస్తే అరకొరగా ఉన్నాయి.2014లో బిల్లును రూపొందిస్తున్న సమయంలో ఎదుర్కొన్న అనేక పరిమితుల దృష్ట్యా ఇలాంటి లోటుపాట్లు అనివార్యమే. అయితే సంబంధింత భాగస్వాములందరితో సంప్రదింపులు జరిపి, వివాదాస్పద అంశాలపై దిద్దుబాటు చర్యలు చేపట్టకపోవడం ఆందోళన కలిగిస్తున్నది. నిరంతర కృషి ఫలితంగా జరిగిన రెండు అపెక్స్ కమిటీ సమావేశాలతో కొంత పురోగతి సాధ్యమైనప్పటికీ మౌలిక అంశాలు అపరిష్కృతంగానే ఉండిపోయాయి.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య నీటి పంపిణీపై నిరంతర, నిర్మాణాత్మక చర్చల ద్వారా చట్టం పరిధిలో శాంతియుత పరిష్కారం కనుగొనడం సాధ్యమే. తమతమ రాష్ట్రాల ప్రయోజనాల పరిరక్షణకు వేర్వేరు రాజకీయ పార్టీలు సమైక్య వైఖరి తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. రెండు రాష్ట్రాల పరీవాహక హక్కుల పరిరక్షణకు, నిర్వహణాపరమైన సౌలభ్యాన్ని కొనసాగించడానికి విస్పష్టమైన ఏకాభిప్రాయం, వీలైతే విస్తృతస్థాయిలో దీర్ఘకాలిక ఒప్పందం కుదుర్చుకోవడం చాలా ముఖ్యం. సంబంధిత వాస్తవికాంశాల ప్రాతిపదికన తగిన వైఖరి చేపట్టడం వల్ల సమాజానికి ఎంతో మేలు జరుగుతుంది. కృష్ణాజలాల పంపిణీపై ఇరు రాష్ట్రాల ప్రయోజనాల పరిరక్షణకు సంబంధిత భాగస్వాముల విజ్ఞత విశాల దృక్పథంతో కూడిన చర్చలకు దారితీయాలి. అందులో నుంచి వెలుగు ఎక్కువ రావాలి, వేడి కాదు.ఏ ఒక్క అంశమూ తీవ్రమైన జలవివాదంగా మారకుండా ఉండాలంటే అన్నిటికన్నా ముందుగా చేయాల్సింది రెండు రాష్ట్రాల వాటా నిర్ణయించడం. దీన్ని ఇంతవరకు పట్టించుకోకపోవడం దురదృష్టకరం. ఈ అంశాన్ని ట్రిబ్యునల్‌కు నివేదించడానికి జల్‌శక్తి మంత్రిత్వ శాఖకు దాదాపుగా తొమ్మిదేండ్లు పట్టింది. నిర్ణీత కాలవ్యవధిలో న్యాయ నిర్ణయం చేయాల్సిందిగా ట్రిబ్యునల్‌కు నొక్కిచెప్పాల్సిన తక్షణ అవసరం ఎంతైనా ఉన్నది. సాధారణ, మిగులు, లోటు సంవత్సరాలకు తగిన రీతిలో కేటాయింపులు జరపాలి. పరీవాహక రాష్ట్రాలు తమకు కేటాయించిన మేరకు వాటాలు వినియోగించుకునేలా చూసేందుకు తగిన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి. నీటి లభ్యత అంచనాలు, ఇతర అంశాల ఆధారంగా అడ్‌హాక్ కేటాయింపులు జరపడమనేది తాత్కాలిక ఏర్పాటుగానే ఉండాలి. నదీ యాజమాన్య బోర్డుల గత పది సంవత్సరాల పనితీరు గరిష్ఠ పరిష్కారం దిశగా అడుగులు వేసేలా భాగస్వామ్య రాష్ట్రాలకు విశ్వాసం కలిగించలేకపోయింది. ఒక్కమాటలో చెప్పాలంటే రాష్ట్రంలో అంతర్గతంగానూ, రాష్ట్రాల మధ్యన నీటిపంపిణీపై, అంతర్రాష్ట్ర ప్రాజెక్టుల నిర్వహణపై చిత్తశుద్ధితో కూడిన సంప్రదింపులు జరగాలి.

# కేంద్రంపై సీఎంల పోరుబాట

హైదరాబాద్, అక్షిత ప్రత్యేక ప్రతినిధి :

కేంద్రం నుంచి న్యాయంగా రావాల్సిన నిధుల కోసం ముఖ్యమంత్రులు ఆందోళన బాట పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వాధినేతల నినాదాలతో ఢిల్లీలోని జంతర్‌మంతర్ దద్దరిల్లుతున్నది. గురువారం నాడు సీఎంల నిరసనలతో దేశ రాజధాని హోరెత్తింది. కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం శివకుమార్ ఉదయం ధర్నా చేయగా.. తమిళనాడుకు చెందిన డీఎంకే, దాని మిత్రపక్షాల ఎంపీలు సంఘీభావం తెలిపారు. ఆ తర్వాత కొద్దిసేపటికే కేరళ సీఎం విజయన్ కేంద్రం తీరుపై చేపట్టిన నిరసన కార్యక్రమానికి ఢిల్లీ, పంజాబ్ ముఖ్యమంత్రులు హాజరయ్యారు. 'ఇండియా' కూటమిలోని కాంగ్రెసేతర పార్టీల నేతలూ పెద్దసంఖ్యలో తరలివచ్చారు. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ విపక్షాల సమరోత్సాహం కూడా ఈ నిరసనలకు ఒక కారణం. అయితే కేంద్రం, రాష్ట్రాల మధ్య పన్ను ఆదాయ పంపిణీపై ఏర్పడిన తగాదాలు ఈ నిరసనలకు మూలకారణమన్నది తెలిసిందే. ఈ పోరు అంతిమంగా ఉత్తర, దక్షిణ భారత సమస్యగా పరిణమించే సూచనలూ కనిపిస్తున్నాయి. ఈ సమస్య ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చింది కాదు. ఇటీవలి సంవత్సరాల్లో, ముఖ్యంగా కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇది జోరందుకున్నది. అత్యధిక పన్ను ఆదాయం సమకూర్చే దక్షిణాది రాష్ట్రాలు అరకొరగా నిధులు పొందుతుంటే, అంతంతమాత్రంగా పన్ను వసూళ్లు కలిగిన ఉత్తరాది రాష్ట్రాలు సింహభాగాన్ని ఎగరేసుకుపోయే విచిత్ర పరిస్థితి ఇందుకు కారణం. 'జనాభాను అదుపులో ఉంచుతూ, అధిక ఉత్పాదకత సాధించి బోలెడంత పన్ను వసూలు చేయడమే మేము చేసిన నేరమా?' అని దక్షిణాది రాష్ట్రాలు వేస్తున్న ప్రశ్నలో సహేతుకత లేకపోలేదు. ఉత్తరాది రాష్ట్రాలు ఉత్తపుణ్యానికి అధిక వాటా దండుకుంటున్నాయనే భావన దక్షిణాది రాష్ట్రాల్లో పాతుకుపోతున్నది. ఈ సమస్యకు పరిష్కారం కనుగొనడం అంత సులభమైన విషయమేమీ కాదు.సీఎంలు ఆందోళన బాటపట్టడంపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అసహనం వ్యక్తం చేశారు. ఫైనాన్స్ కమిషన్ నిర్ణయం ప్రకారమే అంతా జరుగుతుందని, అందులో తమ ప్రమేయం ఏమీ ఉండదని ఆమె చెప్పుకొచ్చారు. ఇదంతా వేర్పాటువాద ఆలోచనా ధోరణి వల్ల తలెత్తిన సమస్య అని ఓ ముద్ర వేసేందుకు ప్రయత్నించారు. ప్రస్తుత పన్ను వాటాల పంపిణీ 15 ఆర్థిక కమిషన్ సిఫారసుల పరిధిలో జరుగుతున్నది. అయితే ఆ కమిషన్ ఉపయోగించిన సూత్రంపైనే సంపన్న రాష్ట్రాలకు ఏకాభిప్రాయం లేకపోవడం గమనార్హం. పన్నులు ఆదాయాన్ని బట్టి వసూలు చేస్తున్నప్పటికీ, పంపిణీ మాత్రం జనాభా ప్రాతిపదికన జరుగుతుండటం ప్రస్తుత వివాదానికి అసలు కారణం. తక్కువ జనాభా పెరుగుదల కారణంగా సంపన్న రాష్ట్రాలు (దక్షిణాది రాష్ట్రాలు) నష్టపోతున్నాయి. ఆదాయాలు పెద్దగా లేని ఉత్తరాది రాష్ట్రాల్లో జనాభా ఎడాపెడా పెరుగుతుండటంతో అవి కేంద్ర నిధుల్లో అధిక వాటా పొందగలుగుతున్నాయి. నిర్మలమ్మ చెప్పింది నిజమేనని అనుకున్నప్పటికీ, ఫైనాన్స్ కమిషన్ సిఫారసుల మేరకు పూర్తి నిధులను కేంద్రం కేటాయించడం లేదన్నదీ వాస్తవమే. పనగరియా నేతృత్వంలో నియమించిన 16వ ఫైనాన్స్ కమిషన్ ఏ మేరకు దిద్దుబాటు చర్యలను సూచిస్తుందో వేచిచూడాల్సి ఉంది.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కేవలం రాజకీయ కారణాలతోనే సంపన్న (దక్షిణాది) రాష్ట్రాలపై వివక్ష చూపుతున్నదనే ఆరోపణలున్నాయి. ప్రస్తుతం కొనసాగుతున్న నిరసనల్లో దక్షిణాదికి చెందిన తమిళనాడు, కేరళ, కర్ణాటక పాల్గొంటున్నాయి. కేంద్ర నిధుల విషయంలో అన్యాయానికి గురవుతున్న రాష్ట్రాల్లో మన తెలంగాణ కూడా ఉన్నది. నిధుల విషయమై ఇదివరకటి కేసీఆర్ ప్రభుత్వం కేంద్రంపై అలుపులేని పోరాటం చేసింది. కానీ, ప్రస్తుత కాంగ్రెస్ సర్కార్ మాత్రం నోరు మెదపడం లేదు. కర్ణాటకలోని సాటి కాంగ్రెస్ ప్రభుత్వం సమరశంఖం పూరించినప్పటికీ ఎందువల్లనో ఇక్కడి సర్కారులో కదలిక లేదు. కేంద్రం భావిస్తున్నట్టు వేర్పాటువాద ఆరోపణల ముసుగులో నిధుల పంపిణీ సమస్యను ఎక్కువకాలం దాచివేయడం కుదరదు. దిద్దుబాటు చర్యలు చేపట్టకపోతే దక్షిణాది రాష్ట్రాల పోరు మరింత ఉధృతం కావడం మాత్రం ఖాయం.



# డాలర్ డ్రీమ్స్‌కు ఏఐ దెబ్బ




విదేశాల్లో కొలువులు చేయాలనుకునే యువత కల కల్లగానే మిలిగిపోతున్నది. డాలర్ డ్రీమ్స్‌పై అమెరికా కంపెనీలు నీళ్లు చల్లుతున్నాయి. ప్రముఖ కంపెనీలు భారీగా ఉద్యోగులను తొలగిస్తుండటమే దీనికి కారణం. అగ్రరాజ్యం అమెరికాను ఆర్థిక కష్టాలు చుట్టుముట్టడం, ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల పెంపు, ద్రవ్యోల్బణం వంటి అంశాలు జాబ్ మార్కెట్‌పై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఫలితంగా చిన్నచిన్న స్టార్టప్‌ల నుంచి ఐటీ దిగ్గజాల వరకు అన్ని కంపెనీలు లేఆఫ్‌లు ప్రకటిస్తున్నాయి. కొత్త కొలువుల సంగతి దేవుడెరుగు.. ఉన్న ఉద్యోగం ఊడకపోతే చాలు అన్నట్టుగా పరిస్థితి తయారైంది. కొవిడ్ తర్వాత అన్ని సంస్థలు డిజిటలైజేషన్ వైపు మొగ్గచూపాయి. ఈ-కామర్స్‌లో కొనుగోళ్లు పెరిగాయి. లాక్‌డౌన్ కారణంగా సామాజిక మాధ్యమాలను వాడేవారి సంఖ్య విపరీతంగా పెరిగింది. ఆన్‌లైన్‌లో పాఠ్యాంశాలు బోధించే ఎడ్యుటెక్ సంస్థలకు డిమాండ్ ఏర్పడింది. దీంతో సాంకేతిక నిపుణులకూ డిమాండ్ పెరిగింది. అందువల్లే మెటా, గూగుల్, అమెజాన్, యాక్సెంచర్, కాగ్నిజెంట్ లాంటి వాటితో పాటు దేశీయంగా టీసీఎస్, ఇన్ఫోసిస్, విప్రో వంటి సంస్థలకు, స్టార్టప్‌లకు ప్రాజెక్టులు ఎక్కువగా వచ్చాయి. అవి అవసరానికి తగ్గట్టుగా ఉద్యోగులను నియమించుకున్నాయి. అయితే ఆ తర్వాత మారిన పరిస్థితులు, ఏఐ రంగప్రవేశం తదితర కారణాల వల్ల టెక్ కంపెనీలు గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. 2023లో ఈ ప్రభావం ఆయా సంస్థలపై తీవ్రంగా పడింది. దీంతో కంపెనీలు వరుసగా లేఆఫ్‌లు ప్రకటిస్తూ ఉద్యోగులను తొలగిస్తున్నాయి. ఏఐ ప్రభావంతో ఐటీ రంగం నేల చూపులు చూస్తున్నది. ప్రాజెక్టులు లేకపోవడంతో టెక్ కంపెనీలు ఖర్చుల్ని తగ్గించుకునేందుకు మొగ్గుచూపుతున్నాయి. అందులోభాగంగా ఉద్యోగులపై వేటు వేస్తున్నాయి. 2023లో 78,840 మందిని రిటైల్ కంపెనీలు తొలగించినట్టు పలు నివేదికల ద్వారా తెలుస్తున్నది. తొలగింపు విషయాన్ని ఈ-మెయిల్, వీడియోకాల్ ద్వారా కంపెనీలు తెలియజేస్తుండటం గమనార్హం. 2022లో అమెరికాలోని అన్ని కంపెనీలు 3,63,832 మంది ఉద్యోగులపై వేటు వేశాయి. 2023లో ఈ సంఖ్య 7,21,677కు పెరిగింది. అమెరికా ఆర్థిక వ్యవస్థలో నెలకొన్న అనిశ్చితే ఉద్యోగుల తొలగింపునకు ప్రధాన కారణమని పలు నివేదికల్లో తేలింది. ఆర్థిక పరిస్థితులు, వ్యయాలను బేరీజు వేసుకొని నియామకాలపై కసరత్తు చేస్తున్నట్టు పలు సంస్థలు తెలుపుతున్నాయి. దీంతో భారతీయుల డాలర్ డ్రీమ్స్‌కు బ్రేకులు పడ్డాయి. రానున్న రోజుల్లోనూ ఈ పరిస్థితుల్లో మార్పులు వచ్చే అవకాశం కనిపించకపోవడం ఆందోళనకరం.

# రోడ్డునపడ్డ గృహలక్ష్మి లబ్ధిదారులు

ప్రభుత్వం అనేది నిరంతరం కొనసాగేది. పార్టీలు మారినప్పుడల్లా ప్రభుత్వం మారదు. ఆ పార్టీ నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పడుతుంది అంతే. కొత్త ప్రభుత్వం అధికారంలోకి రాగానే గత సర్కారు తీసుకున్న నిర్ణయాలపై సమీక్షించడం మామూలే. ఆ కోవలోనే కాంగ్రెస్ సర్కారు తీసుకున్న ఓ నిర్ణయంతో గృహలక్ష్మి లబ్ధిదారులకు అన్యాయం జరిగింది. కొత్త ప్రభుత్వం ఏర్పడగానే గృహలక్ష్మికి సంబంధించిన జీవోను రద్దు చేయడంతో రాష్ట్రవ్యాప్తంగా వేలమంది రోడ్డెక్కారు. గృహలక్ష్మికి సంబంధించి లబ్ధి కాపీని అందుకున్న పేదలు తమ పాత పెంకుటిల్లు, రేకుల షెడ్లను పీకేశారు. కొంతమంది పునాదులు వేసుకోగా, మరికొంతమంది పిల్లర్లు పోసుకొని ఉన్న గూడును కోల్పోయి, నిలువ నీడ లేకుండా రోడ్డున పడ్డారు. ఇల్లు పూర్తి చేయలేక వారంతా నానా అవస్థలు పడుతున్నప్పటికీ సర్కార్‌కు మాత్రం చీమ కుట్టినట్టు కూడా లేదు. మరికొద్ది రోజుల్లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల కోడ్ పేరిట కొన్ని నెలలు గడిచిపోతాయి. ఆ తర్వాత వారిని పట్టించుకునే వారెవరు? వారంతా వానకు తడిసి ముద్దవ్వాల్సిందేనా? మేధావులు, ప్రతిపక్ష నాయకులు గృహలక్ష్మి లబ్ధిదారుల దుస్థితిని ప్రపంచానికి తెలియజేయాలి. ఈ పరిస్థితిపై మీడియా కథనాలు ప్రచురించి సమస్యను వెలుగులోకి తీసుకురావాలి. తద్వారా హైకోర్టు దృష్టిలో పడే అవకాశం ఉంది. లేదా హైకోర్టు అయినా సుమోటోగా స్వీకరించి సదరు జీవోను సరి చేసి న్యాయం చేయాలి. వెంటనే ప్రభుత్వం స్పందించి సమస్యను పరిష్కరించకపోతే లబ్ధిదారులు రోడ్లపైకి రాకతప్పదు.




# కాంగ్రెస్, బీజేపీ కక్ష.. బీఆర్ఎస్సే రక్ష

కొద్ది నెలల్లో జరగబోయే లోకసభ ఎన్నికలకు సంబంధించి తెలంగాణ కాంగ్రెస్, బీజేపీ నాయకులు కొన్ని రోజులుగా ఒకే రకమైన ప్రకటనలు చేస్తుండటాన్ని మనం గమనించవచ్చు. 'బీజేపీ గెలిస్తే నరేంద్రమోదీ ప్రధాని అవుతారు. కాంగ్రెస్ గెలిస్తే రాహుల్ గాంధీ ప్రధాని అవుతారు. బీఆర్ఎస్ గెలిస్తే కేసీఆర్ ప్రధాని కారు కదా? మరి బీఆర్ఎస్‌కు ఎందుకు ఓటెయ్యాలి? అసలు పార్లమెంట్ ఎన్నికలతో బీఆర్ఎస్‌కు ఏం సంబంధం?' ఇలా సాగుతున్నది ఆ రెండు పార్టీల నాయకుల వాదన. బీఆర్ఎస్ లాంటి ప్రాంతీయ శక్తులకు అసలు లోక్‌సభ ఎన్నికలతో ఏం పని? బీఆర్ఎస్ లోకస్ స్టాండి (లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే హక్కు/ అర్హత) ఏంటి? అని ప్రశ్నించే దాకా తెగింపు ప్రదర్శిస్తున్నాయి. పైకి చూస్తే ఇది నిజమే కదా? అనిపిస్తుంది. కానీ, ఆ ప్రకటనల, వాదనల లోగుట్టు చాలా వికృతమైనది. ఈ రెండు పార్టీలు ఒకే స్వరం వినిపించడం వెనుక కచ్చితంగా రహస్య ఎజెండా ఉన్నది. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఒకే నాణానికి బొమ్మా బొరుసు లాంటివి. వారి నినాదాలు మాత్రమే వేరు, విధానాలు ఒకటే. జెండాలు మాత్రమే వేరు, ఎజెండా ఒకటే. బలహీనమైన రాష్ట్రాలు, బలమైన కేంద్రమే ఈ రెండు పార్టీల విధానం. రాష్ట్రాల హక్కులను కాలరాయడంలో రెండింటిదీ ఒకే దారి. ఉమ్మడి జాబితాలోని అంశాలను ఒక్కొక్కటిగా కేంద్రానికి బదిలీ చేసింది ఈ పార్టీలే. రాజ్యాంగ సంస్థల స్వయం ప్రతిపత్తిని కేంద్రప్రభుత్వానికి ధారాదత్తం చేసిన చరిత్ర ఈ పార్టీలదే. రాష్ట్రాలను నామమాత్రం చేయడమనే దీర్ఘకాలిక లక్ష్యానికి రెండు పార్టీలు జోడెద్దుల్లా పనిచేస్తున్నాయి. రాష్ట్రాల్లో ప్రబల శక్తిగా ఉన్న పార్టీలను బలహీనపర్చడం లేదా కబళించడం ద్వారా దేశంలో రాష్ట్రాల ప్రాబల్యాన్ని తగ్గించాలనే ఎజెండా వారిది. సాధ్యమైనంత వరకు, అవకాశం ఉన్న మేరకు స్థానిక అస్తిత్వాలకు, రాష్ట్రాల హక్కులకు రక్షణ కవచంగా నిలబడే ప్రాంతీయ పార్టీలను బలితీసుకుని ఆ పార్టీలు బలపడ్డాయి. ప్రాంతీయ పార్టీలు కేవలం శాసనసభ ఎన్నికల్లోనే పోటీ చేసే విధంగా, అదే జాతీయ పార్టీలు మాత్రం లోకసభ, అసెంబ్లీ రెండు చోట్లా పోటీ చేసే విధంగా చట్టం చేసే ఆలోచన కూడా ఆ రెండు పార్టీలకు ఉన్నది. అందుకు సరైన అదును కోసం ఎదురు చూస్తున్నాయి, అంతే. ఆ రహస్య ఎజెండా, భావసారూప్యత నేపథ్యంలోనే కాంగ్రెస్, బీజేపీ పార్లమెంట్‌లో ప్రాంతీయ పార్టీల ప్రాతినిధ్యాన్ని పరిమితం చేయాలని కుట్రలు చేస్తున్నాయి. కాంగ్రెస్, బీజేపీ నాయకులు చేస్తున్న ప్రకటనలు, వాదనలు రాజ్యాంగ విరుద్ధమనే విషయాన్ని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. భారతదేశాన్ని రాష్ట్రాల సమాఖ్యగా మార్చడానికి ప్రత్యేక కారణం కూడా ఉన్నది. మన దేశం ప్రపంచంలోని మిగతా దేశాలకు చాలా భిన్నమైనది. భిన్నత్వంలో ఏకత్వమే భారతీయ ఆత్మ. ఎక్కడికక్కడ స్థానిక అస్తిత్వాలు బలంగా ఉన్న దేశమిది. అందుకే రాజ్యాంగ నిర్మాతలు భారతదేశం యూనిటరీ స్టేట్ (ఏకకేంద్ర దేశం)గా కాకుండా, యూనియన్ ఆఫ్ స్టేట్స్ (రాష్ట్రాల సమాఖ్య)గా ఉంటుందని రాజ్యాంగంలోని మొదటి ఆర్టికల్‌లోనే స్పష్టం చేశారు. రౌండ్ టేబుల్ సమావేశాలకు కూడా వివిధ సంస్థానాలు, మతాలు, కులాలకు చెందిన ప్రతినిధులు ప్రత్యేకంగా వెళ్లారే తప్ప, యావత్ భారతదేశ ప్రతినిధులుగా ఎవరూ వెళ్లలేదు. భారతదేశంలోని వివిధ రాష్ట్రాలు దేనికవే ప్రత్యేక రాజ్యాలుగా వెలుగొందిన చరిత్ర ఉన్నది. కాబట్టే భారతదేశం రాష్ట్రాల సమాఖ్యగానే ఉండాలని రాజ్యాంగసభలో తీర్మానించి అమలు పరిచారు. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలాగా యూనియన్ ఆఫ్ స్టేట్స్‌గా ఇండియా గొప్ప సమాఖ్య దేశంగా వర్ధిల్లుతుందని రాజ్యాంగ నిర్మాతలు ఆకాంక్షించారు. అమెరికా రాజ్యాంగంలోని ఫెడరల్ వ్యవస్థ కూర్పునే భారతదేశానికి కూడా అన్వయించారు. రాష్ట్రాల సమాఖ్యగానే కాకుండా, బహుళ రాజకీయ పక్షాలకు అవకాశం కల్పించే విస్తృత ప్రజాస్వామ్య వ్యవస్థను కూడా మన రాజ్యాంగం హామీ ఇచ్చింది. ఆయా రాష్ట్ర ప్రజలకు ప్రాతినిధ్యం వహించడానికి వీలుగా రాజకీయ పక్షాలు ఉండాలనే ఇలా నిర్ణయించారు. రాజ్యసభలో కూడా పార్టీల వారీగా ప్రతినిధులను కాకుండా, రాష్ట్రాల వారీగా ప్రతినిధులు ఉండే విధానం పెట్టారు. సెంట్రల్ గవర్నమెంట్ అనే పదమే రాజ్యాంగంలో వాడకున్నా, నేడు సెంట్రల్ గవర్నమెంట్ పేరుతోనే అంతా నడుస్తున్నది. పార్లమెంట్‌లో రాష్ట్రాల వారీగా కాకుండా, పార్టీల వారీగా సభ్యులకు మాట్లాడే అవకాశం ఉంటుంది. తెలంగాణ నుంచి ఎన్నికయ్యే కాంగ్రెస్, బీజేపీ సభ్యులు కూడా పార్టీ కోటా నుంచే మాట్లాడాలి. దేశవ్యాప్తంగా ఉన్న వారి ఎంపీలకు వచ్చే అవకాశంలో తెలంగాణ వారికి దక్కే చాన్స్ చాలా తక్కువ. వచ్చిన అవకాశంలో కూడా వారు పార్టీ లైన్‌లోనే మాట్లాడాల్సి ఉంటుంది. అధిష్ఠానం చెప్పిన సబ్జెక్ట్ మాత్రమే మాట్లాడాలి. కానీ, బీఆర్ఎస్ ఎంపీలకు తెలంగాణ ఎజెండా తప్ప మరొకటి ఉండదు. తెలంగాణ సమస్యలే ప్రస్తావిస్తారు. వాటి పరిష్కారం కోసం మాత్రమే కృషి చేస్తారు.. పోరాడతారు. అందుకే పార్లమెంట్‌లో బీఆర్ఎస్ ఎంపీలు ఎంత ఎక్కువ మంది ఉంటే, తెలంగాణకు అంత మేలు కలుగుతుంది. బ్రిటిష్ కాలంలో గవర్నర్ జనరల్ పరిపాలనా యంత్రాంగాన్ని 'సెంట్రల్ గవర్నమెంట్'గా నిర్వచించేవారు. బ్రిటిష్ వాళ్లు పోతూపోతూ సెంట్రల్ గవర్నమెంట్ అనే వ్యవస్థనే రద్దు చేసిపోయారు. అధికార బదిలీ కోసం 1946లో తీసుకొచ్చిన క్యాబినెట్ మిషన్ ప్లాన్‌లో 'సెంట్రల్' అనే పదానికి బదులుగా యూనియన్ అనే పదాన్ని తొలిసారి ఉపయోగించారు. దీనిలో ఉన్న అనేక అంశాలను రాజ్యాంగ నిర్మాతలు పరిగణనలోకి తీసుకున్నారు. రాష్ట్రాల ఉనికిని, అస్తిత్వాన్ని, ప్రయోజనాలను కాపాడటానికి అనుగుణంగా రాజ్యాంగంలో చాలా స్పష్టంగా, కచ్చితమైన నిబంధనలను పొందుపరిచారు. రాజ్యాంగ నిర్మాతలు ఆశించింది ఒకటైతే 76 ఏండ్ల స్వతంత్ర భారతాన్ని ఎక్కువకాలం ఏలిన కాంగ్రెస్, బీజేపీ చేస్తున్నది మరొకటి. ఆ రెండు పార్టీలు రాష్ట్రాల ఉనికినే దెబ్బతీసే పనులు చేశాయి. రాష్ట్ర జాబితాలో ఉన్న చాలా అంశాలను కేంద్రం పరిధిలోకి మార్చాయి. ఉమ్మడి జాబితాలోని అంశాలపై రాష్ట్రాలతో సంప్రదించకుండానే నిర్ణయాలు తీసుకున్నాయి. యూనియన్ ఆఫ్ స్టేట్స్‌గా ఏర్పడిన దేశాన్ని యూనిటరీ స్టేట్‌గా మార్చింది ఈ పార్టీలే. బలమైన రాష్ట్రాలతో కూడిన అమెరికాలాగా భారతదేశం వర్ధిల్లుతుందని తొలితరం జాతీయ నాయకులు అనుకుంటే, కేంద్రాన్ని బలంగా తయారు చేసి అతలాకుతలమవుతున్న పాకిస్తాన్‌లాగా ఇప్పటి జాతీయ నాయకులు మన దేశాన్ని తయారు చేస్తున్నారు. చట్టాలు చేసుకునే హక్కు కలిగిన స్థాయి నుంచి రాష్ట్రాలను స్థానిక సంస్థలుగా మార్చే వ్యూహాన్ని జాతీయ పార్టీలు అమలు చేస్తున్నాయి. రాష్ట్రాలను నిర్వీర్యం చేయాలంటే, ముందుగా ఆయా రాష్ట్రాల్లో బలమైన స్థానిక నాయకత్వాలను దెబ్బతీయాలి. రాష్ట్రాల హక్కుల కోసం కొట్లాడే గొంతులను నొక్కేయాలి. ప్రాంతీయ పార్టీలు లేకుండా చేస్తేనే, కేంద్రం పెత్తనం మరింత సులువు అవుతుందనేది వారి ఎత్తుగడ. ఈ వ్యూహంలో భాగంగానే మన దేశంలోని అనేక ప్రాంతీయ పార్టీలను బీజేపీ, కాంగ్రెస్ ఇప్పటికే మింగేశాయి. ప్రాంతీయ నాయకత్వాలు, పార్టీలు బలంగా ఉన్న రాష్ట్రాల్లో ప్రజలు ఎంత ఆత్మగౌరవంతో బతుకుతూ, తమ హక్కులు సాధించుకుంటున్నారో మనం చూస్తూనే ఉన్నాం. ఇందుకు తమిళనాడు చక్కని ఉదాహరణ. జాతీయ పార్టీలను వదిలించుకున్న తమిళ ప్రజలు ద్రవిడ పార్టీలనే నమ్ముకున్నారు. తన భాషను, తన సంస్కృతిని, తన హక్కులను ఆ రాష్ట్రం కాపాడుకోగలుగుతున్నది. ద్రవిడ ఉద్యమ స్ఫూర్తిని వందేండ్లయినా కానీ పోగొట్టుకోకుండా వారు ఉత్తరాది ఆధిపత్యాన్ని వ్యతిరేకిస్తూ, స్వీయ అస్తిత్వాన్ని చాటుకుంటున్నారు. దేశంలో మరెక్కడా లేని విధంగా 69 శాతం రిజర్వేషన్లు ఆ రాష్ట్రంలో అమలు చేసుకోగలుగుతున్నారు. ద్రవిడ పార్టీల స్థానంలో కాంగ్రెస్, బీజేపీ ఉంటే అది సాధ్యమయ్యేదా? తెలంగాణలో కూడా బలమైన ప్రాంతీయ పార్టీ ఉంది కాబట్టే ఏకంగా రాష్ట్రమే సాధించగలిగాం. రాష్ట్రం ఏర్పడిన తర్వాత పదేండ్లలో ఎన్నో పనులు సొంతంగా చేసుకోగలిగాం. రాష్ట్ర హక్కుల కోసం రాజీలేని పోరాటం చేయగలుగుతున్నాం. తెలంగాణలో బీఆర్ఎస్ లాంటి ప్రాంతీయ రాజకీయ శక్తే లేకుంటే ఇదంతా సాధ్యమయ్యేదా? కావేరీ వివాదం తెరపైకి వస్తే, తమిళనాడు ప్రజలంతా పార్టీలకు అతీతంగా రాష్ట్రం కోసం మాట్లాడతారు.. మాట్లాడుతున్నారు.. పోట్లాడుతున్నారు. తెలంగాణలో అది సాధ్యమా? రేపు కృష్ణా జలాల వివాదం తలెత్తితే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఎవరి పక్షాన నిలుస్తాయి? మన రాష్ట్ర కాంగ్రెస్ అటు ఆంధ్రప్రదేశ్‌లోని తెలుగుదేశం, ఇటు కర్ణాటక కాంగ్రెస్‌ల చెప్పుచేతల్లో ఉంటుంది. వారికి వ్యతిరేకంగా తెలంగాణ కాంగ్రెస్ నేతలు మాట్లాడలేరు. ఢిల్లీకి ఎదురు చెప్పలేరు. జాతీయ పార్టీల కుట్రలకు బలై.. ప్రాంతీయ పార్టీలను, ప్రాంతీయ నాయకులను శక్తిహీనం చేసుకున్న ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, హర్యానా లాంటి రాష్ట్రాలు ఎన్ని ఇబ్బందులు పడుతున్నాయో చూస్తూనే ఉన్నాం. బీఆర్ఎస్ అనే కవచం లేకుంటే తెలంగాణ పరిస్థితి కూడా అంతే అవుతుంది. బీఆర్ఎస్ ఒక్కసారి ఓడిపోగానే తెలంగాణ భావజాలానికి చీకటి ఛాయలు అలుముకోవడం ప్రారంభమైంది. తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ నాయకుల వ్యవహారశైలిని, ప్రసంగాల తీరును గమనించండి. 'జై తెలంగాణ' అని మాటవరుసకైనా వారు అనరు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జై తెలంగాణ అని నినదించడం నేను ఇప్పటిదాకా వినలేదు. బీజేపీ నాయకుల గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది. వారి నోరు ఎన్నడూ 'జై తెలంగాణ' అని పలకదు. వారి నినాదాలు వేరు, వారి విధానాలు వేరు. పార్లమెంట్‌లో రాష్ట్రాల వారీగా కాకుండా, పార్టీల వారీగా సభ్యులకు మాట్లాడే అవకాశం ఉంటుంది. తెలంగాణ నుంచి ఎన్నికయ్యే కాంగ్రెస్, బీజేపీ సభ్యులు కూడా పార్టీ కోటా నుంచే మాట్లాడాలి. దేశవ్యాప్తంగా ఉన్న వారి ఎంపీలకు వచ్చే అవకాశంలో తెలంగాణ వారికి దక్కే చాన్స్ చాలా తక్కువ. వచ్చిన అవకాశంలో కూడా వారు పార్టీ లైన్‌లోనే మాట్లాడాల్సి ఉంటుంది. అధిష్ఠానం చెప్పిన సబ్జెక్ట్ మాత్రమే మాట్లాడాలి. కానీ, బీఆర్ఎస్ ఎంపీలకు తెలంగాణ ఎజెండా తప్ప మరొకటి ఉండదు. తెలంగాణ సమస్యలే ప్రస్తావిస్తారు. వాటి పరిష్కారం కోసం మాత్రమే కృషి చేస్తారు.. పోరాడతారు. అందుకే పార్లమెంట్‌లో బీఆర్ఎస్ ఎంపీలు ఎంత ఎక్కువ మంది ఉంటే, తెలంగాణకు అంత మేలు జరుగుతుంది. ప్రాంతీయ పార్టీల విషయంలో బీజేపీ, కాంగ్రెస్ తెలంగాణలో తీసుకున్న వైఖరే దేశమంతా తీసుకుంటాయా? అంటే అదీ లేదు. అందితే జుట్టు లేకుంటే కాళ్లు అనే చందం. 'పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఏం పని?' అని తెలంగాణలో ప్రశ్నించే బీజేపీ నాయకులు మహారాష్ట్రలో శివసేనను అదే ప్రశ్న అడగగలరా? తమిళనాడుకు వెళ్లే కాంగ్రెస్ నాయకులు ఢిల్లీలో ద్రవిడ పార్టీలకు ఏం పని? అని ప్రశ్నించగలరా? ఒకవైపు ప్రాంతీయ పార్టీల ఉనికిని దెబ్బతీస్తూనే మరోవైపు ప్రాంతీయ పార్టీల బలాన్ని వాడుకోవడానికి మాత్రం ఈ రెండు పార్టీలు ఏమాత్రం సంకోచించవు. బీజేపీ నాయకత్వంలోని ఎన్‌డీఏలో 34 భాగస్వామ్య పక్షాలుంటే, అందులో 33 ప్రాంతీయ పార్టీలే. కాంగ్రెస్ సమన్వయంలోని ఇండియా కూటమిలో 26 పక్షాలుంటే, అందులో 22 ప్రాంతీయ పార్టీలే. లోక్‌సభలో మొత్తం 39 పార్టీల ప్రతినిధులుంటే, అందులో జాతీయ పార్టీలు ఎనిమిది మాత్రమే. అంటే దేశంలో ప్రాంతీయ పార్టీల ప్రాబల్యాన్ని ఎంత దెబ్బతీయాలని చూసినా జాతీయ పార్టీలకు అది సాధ్యం కావట్లేదు. ఇటు రాష్ట్రాల్లో, అటు కేంద్రంలో నేటికి కూడా ప్రాంతీయ పార్టీలే బలంగా ఉన్నాయి.

# అంతరిక్షానికి.. మహిళా రోబో






హైదరాబాద్, అక్షిత ప్రత్యేక ప్రతినిధి :

చంద్రయాన్ విజయం తర్వాత భారత అంతరిక్ష పరిశోధన సంస్థ.. ఇస్రో పేరు మారుమోగింది. ఆ స్ఫూర్తితో ఆదిత్య ప్రాజెక్ట్‌తో ఏకంగా సూర్యుడినే లక్ష్యంగా పెట్టుకున్నది. ఈ రెండు విజయాల ఆనందం నుంచి అభిమానులు తేరుకునేలోపే 'వ్యోమ మిత్ర' కబురు వచ్చేసింది. ఇస్రో రూపొందించిన ఓ రోబో పేరిది. 'వ్యోమ మిత్ర' ఈ ఏడాది అంతరిక్షంలోకి వెళ్లనుంది. ఆ వాతావరణం ఎలా ఉంటుంది, దానికి తగినట్టు ఎలా నడుచుకోవాలి, వ్యోమనౌకను ఎలా నియంత్రించాలి, ఏదైనా ఆపద వస్తే ఎలాంటి చర్యలు తీసుకోవాలి.. ఇలా ఎన్నో అంశాలను వ్యోమ మిత్ర ద్వారా పరీక్షించనున్నారు. ఇది ఉత్తుత్తి ప్రయోగం కాదు. వచ్చే ఏడాది గగన్‌యాన్ ద్వారా భారతీయ వ్యోమగాములను అంతరిక్షంలో పంపే ప్రయత్నం జరుగుతున్నది. అయితే, ఇప్పటివరకూ దేశీయ వ్యోమనౌక ద్వారా ఎవరూ అంతరిక్షంలోకి వెళ్లలేదు. రాకేశ్ శర్మ, కల్పనా చావ్లా .. ఇతర దేశాల సహకారంతోనే వెళ్లారు. ఈ పరిమితిని గగన్‌యాన్ దాటేయనుంది. ఆ ప్రాజెక్ట్ సృష్టించబోయే అద్భుతానికి ఒక రిహార్సల్‌గా వ్యోమ్ మిత్ర సాయపడనుంది. ఈ రోబో మహిళ రూపంలో ఉండటం విశేషం.

# ఫుడ్ పాయిజనింగ్ అయిన తర్వాత ఎలాంటి ఆహారం తీసుకోవాలి?

హైదరాబాద్, అక్షిత ప్రత్యేక ప్రతినిధి :

ఫుడ్ పాయిజనింగ్‌కు కలుషిత ఆహారం ప్రధాన కారణం. వండాల్సిన పదార్థాల్ని, వంట సామగ్రిని శుభ్రంగా కడగకపోవడం, వంట చేసే వ్యక్తి శుచిగా లేకపోవడం, పరిసరాల అపరిశుభ్రత వల్ల ఇలా జరుగుతుంది. అలాగే, మాంసాహారం వండిన చోటును సరిగా శుభ్రపరచకుండా.. అక్కడే కూరగాయల్లాంటివి నిల్వ ఉంచితే.. 'క్రాస్ కంటామినేషన్' జరుగుతుంది. దీంతో ఆ పదార్థాల్లోని చెడు బ్యాక్టీరియా జీర్ణ వ్యవస్థను దెబ్బతీస్తుంది. ఇందులో ఏ కారణం వల్ల విషతుల్యమైనా.. వాంతులు, నీళ్ల విరేచనాలు,



కడుపు నొప్పిలాంటి ఇబ్బందులు వస్తాయి. అందులోనూ, డయేరియాకు గురైనప్పుడు శరీరంలో ద్రవాల స్థాయి తగ్గిపోకుండా చూసుకోవాలి.

తరచూ నీళ్లు తాగాలి. మజ్జిగ, నిమ్మరసం, ఎలక్ట్రాల్ పౌడర్, జీలకర్ర నీళ్లు, వాము నీళ్లు, సూప్‌లు, రాగిజావ, సగ్గుబియ్యం లాంటి ద్రవాలు, ద్రవాహారాలు తీసుకోవాలి. ముఖ్యంగా, జీర్ణవ్యవస్థకు తగిన విశ్రాంతి ఇవ్వాలి. అంటే, తేలికగా జీర్ణమయ్యే ఆహారాన్ని తినాలి. అరటి పండు, ఉడకబెట్టిన చిలగడదుంప, మెత్తగా వండిన కిచిడీ, పెరుగన్నం లాంటివన్నమాట. అలాగే కారాలు, మసాలాలకు దూరంగా ఉండాలి. ప్రొబయాటిక్స్ తీసుకోవాలి. పెరుగు, ఇడ్లీ ఈ కోవలోకే వస్తాయి. ఇవి మళ్లీ మన పొట్టలోని మంచి బ్యాక్టీరియా వృద్ధికి సహకరిస్తాయి. ఇక, అల్లం మరగబెట్టిన నీళ్లు బ్యాక్టీరియాను పారదోలి జీర్ణ కోశానికి ఉపశమనాన్ని కలిగిస్తాయి. కాఫీలు, వేపుళ్లు, మైదాతో చేసిన పదార్థాలను అస్సలు తీసుకోకూడదు. పండ్ల రసాలు మంచి శక్తినిస్తాయి.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



## రామ్‌చరణ్‌కు జోడీగా..

బాలీవుడ్‌తో పాటు దక్షిణాది చిత్రాలపై కూడా ప్రత్యేక ఆసక్తిని కనబరుస్తున్నది జాన్వీకపూర్. ప్రస్తుతం తెలుగులో ఈ భామ ఎన్టీఆర్ సరసన 'దేవర' చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే. తాజా సమాచారం ప్రకారం తెలుగులో ఈ భామ మరో బంపరాఫర్‌ను సొంతం చేసుకున్నట్లు తెలిసింది. వివరాల్లోకి వెళితే..రామ్‌చరణ్ కథానాయకుడిగా 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో ఓ స్పోర్ట్స్ బ్యాక్‌గ్రౌండ్ మూవీ తెరకెక్కబోతున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుగుతున్నది.త్వరలో సెట్స్‌మీదకు వెళ్లనుంది. ఉత్తరాంధ్ర నేపథ్యంలో గ్రామీణ కథాంశమిది కావడంతో%ౌ%ప్రస్తుతం నటీనటుల కోసం ఆ ప్రాంతంలో ఆడిషన్స్ నిర్వహిస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాలో జాన్వీకపూర్‌ను కథానాయికగా ఎంపిక చేసే ఆలోచనలో చిత్రబృందం ఉన్నట్లు తెలిసింది. పాన్ ఇండియా సినిమా కావడంతో జాన్వీకపూర్ పేరును పరిశీలిస్తున్నట్లుగా చెబుతున్నారు. ఈ విషయంలో స్పష్టత రావాలంటే చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సిందే అంటున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాయి.



## హీరోగా మారనున్న దర్శకుడు

తమిళ స్టార్ డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ హీరోగా నటిస్తున్నారు. శృతిహాసన్‌తో కలిసి రొమాన్స్ చేయబోతున్నారు. అయితే, సినిమాలో కాకుండా ఓ మ్యూజిక్ వీడియో ద్వారా లోకేశ్ కనగరాజ్ హీరోగా ఎంట్రీ ఇవ్వనున్నారు. ప్రేమ గొప్పదనాన్ని చాటిచెప్తూ సాగే ఈ మ్యూజిక్ వీడియోకు సంబంధించిన లిరిక్స్‌ను శృతిహాసన్ స్వయంగా రాయడమే కాక సంగీతం కూడా సమకూరుస్తున్నది. కూతురు మ్యూజిక్ వీడియోకు నిర్మాతగా వ్యవహరిస్తున్న కమల్‌హాసన్ తన ప్రొడక్షన్ హౌస్ రాజ్ కమల్ ఇంటర్నేషనల్ ద్వారా విడుదల చేయనున్నారు. దీంట్లో లోకేశ్-శృతి కెమిస్ట్రీ హైలైట్‌గా ఉండబోతున్నట్లు కోలీవుడ్ టాక్. ఈ వీడియో తాలూకు పోస్టర్‌ను శృతిహాసన్ తన ఎక్స్ ఖాతాలో షేర్ చేసింది.వాలెంటైన్స్ డే సందర్భంగా ఈ నెల 14న విడుదల కానున్నదీ వీడియో. కోలీవుడ్‌లో స్టార్ డైరెక్టర్లలో ఒకరిగా ఉన్న లోకేశ్‌కు హీరోగా అవకాశాలు వస్తున్నాయి. అయితే ఆయన డైరెక్షన్ చేస్తున్న ప్రాజెక్టుల్లో బిజీగా ఉండటంతో వాటిని తిరస్కరిస్తూ వచ్చారు. అయితే కేజీఎఫ్ స్టంట్ మాస్టర్ అన్బరివ్ దర్శకుడిగా అరంగేట్రం చేస్తున్న ఓ సినిమాతో లోకేశ్ కనగరాజ్ హీరోగా మారనున్నట్లు ప్రచారం జరుగుతోంది.



## అనుష్క లేడీ ఓరియెంటెడ్ చిత్రం

లేడీ ఓరియెంటెడ్ పాత్రలో మెప్పించడంలో అగ్ర కథానాయిక అనుష్కది పెట్టింది పేరు. 'అరుంధతి', 'నాగవల్లి', 'వేదం', 'సైజ్ జీరో'ల్లో విభిన్న పాత్రలతో ఆకట్టుకుంది. 'పంచాక్షరి, 'రుద్రమ దేవి'ల్లోనూ టైటిల్ రోల్ చేసింది. అయితే 'భాగమతి' చిత్రంలో ఆమె చేసిన మరో టైటిల్ రోల్ పాత్ర పేరుతోనే ప్రేక్షకుల మదిలో నిలిచిపోయింది. ఈ అమ్మడు కొత్తగా మరో మహిళా ప్రధాన చిత్రానికి సంతకం చేసింది. దీన్ని దర్శకుడు క్రిష్ తెరకెక్కిస్తున్నట్లు సమాచారం. తాజాగా ఈ సినిమా షూటింగ్ కోసం అనుష్క ఒడిశాకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆమెకు లభించిన స్వాగతానికి సంబంధించిన వీడియోలు ప్రస్తుతం నెట్టింట సందడి చేస్తున్నాయి.'బాహుబలి' తర్వాత స్వీటీకి ఇంకా పెద్ద హిట్ పడలేదు. కానీ ఇటీవల ఆమె నటించిన 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి'కి మంచి ఆదరణే దక్కింది. ఈ చిత్రాన్ని ఓ అగ్ర నిర్మాణ సంస్థ భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్నదని సమాచారం. ఇందులో రమ్యకృష్ణ కూడా నటిస్తున్నారని తెలిసింది. మిగతా నటీనటుల గురించి తెలియాల్సి ఉంది. పవన్ కళ్యాణ్ హీరోగా క్రిష్ రూపొందిస్తున్న 'హరిహర వీరమల్లు' షూటింగ్ కొంత భాగం మిగిలి ఉంది. ఈ సినిమాను పూర్తి చేసేందుకు నాలుగేళ్లుగా ఎదురుచూస్తున్న క్రిష్ దాన్ని పక్కన పెట్టి ఈ లేడీ ఓరియెంటెడ్ కథను సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తున్నది. ఈ సినిమాకు సంబంధించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

## లవ్ జిహాద్ కాన్సెప్ట్‌తో..

డీమ్ టీమ్ పతాకంపై దర్శక నిర్మాత హరనాథ్ పొలిచెర్ల కథానాయకుడిగా నటించిన క్రైమ్ థ్రిల్లర్ 'డ్రిల్'. కారుణ్య చౌదరి హీరోయిన్. భవ్య, నిషిగంధ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమాలో తనికెళ్ల భరణి, రఘుబాబు, జెమిని సురేశ్ తదితరులు ముఖ్య తారాగణంగా ఉన్నారు.ఈ నెల 16న విడుదల కానున్న ఈ సినిమా టీజర్‌ను మ్యూజిక్ డైరెక్టర్ ఆర్పీ పట్నాయక్ గురువారం విడుదల చేశారు. లవ్ జిహాద్ కాన్సెప్ట్‌తో ఈ సినిమా తీశానని హీరో హరనాథ్ తెలిపారు. ఈ చిత్రానికి కెమెరా: వంశీకృష్ణ, సంగీతం: డీఎస్ఎస్‌కే.



అనసూయ అందాల విందు

# విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యం: కేజ్రీవాల్

**న్యూఢిల్లీ,అక్షిత ప్రతినిధి :**

ఢిల్లీలోని విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తేల్చిచెప్పారు. దర్యాప్తు సంస్థలు తనకు ఎన్ని సమన్లు పంపాయో.. ఢిల్లీ నగరంలో అన్ని పాఠశాలలను తెరుస్తానని కేజ్రీవాల్ స్పష్టం చేశారు. ఢిల్లీలోని మయూర్ విహార్ ఫేజ్-3లో ప్రభుత్వ పాఠశాలకు శంకుస్థాపన చేసిన సందర్భంగా కేజ్రీవాల్ ప్రసంగించారు. బీజేపీ ఈ దేశానికి అతిపెద్ద ఉగ్రవాదిగా మారిందన్నారు. కేంద్రం పరిధిలోని అన్ని దర్యాప్తు సంస్థలన్నింటినీ తనపైకి బీజేపీ ప్రభుత్వం ఉసిగొల్పుతుందన్నారు. పేద పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కలలను సాకారం చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను అందించి, పేదరికాన్ని రూపుమాపుతామన్నారు. ఢిల్లీలో ఆప్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి చాలా అద్భుతమైన పాఠశాలలను ప్రారంభించాము. ఇటీవల అనేక కొత్త పాఠశాలలు ప్రారంభించామని గుర్తు చేశారు. వీటిలో 1.5 లక్షల మంది పిల్లలకు చదువుకునే అవకాశం కలుగుతుందన్నారు.

# ప్రజలందరికీ ప్రభుత్వ పథకాలు అందాలి

**రాయపర్తి లోని ప్రతి సమస్యకు పరిష్కారం చూపిస్తాం**

**పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి**



**అక్షిత న్యూస్ రాయపర్తి**

మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన రాయపర్తి గ్రామ ముఖ్య కార్యకర్తల సమీక్షా సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ రాయపర్తి గ్రామంలో ఉన్న ప్రతి సమస్యకు పరిష్కారాన్ని కనుగొనెల పార్టీ కార్యకర్తలు పనిచేయాలని ఎవరికీ ఎటువంటి ఇబ్బంది ఉన్న నా దృష్టికి తీసుకురావాలని అన్నారు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా చూడాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై ఉన్నదని ఏ ఒక్క అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకం ఉండకుండా పోకూడదని ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హామ్యా నాయక్, మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చ రమేష్, పిఎసిఎస్ డైరెక్టర్ కుంట రమేష్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు అఫ్రోజ్, ముఖ్య నాయకులు మాచర్ల ప్రభాకర్, పెండ్లి మహేందర్ రెడ్డి, ఇల్లందుల భగవాన్ , ప్రధాన కార్యదర్శి సోడపు శీను,మచ్చ నీలయ్య , గార బిక్షపతి,కోతి వీరన్న, చందు లింగయ్య, పీరనీ మారయ్య, ఉబ్బని అశోక్ ,ఎండి రఫీ, కుంట రాజు నల్ల మహేందర్, యూత్ నాయకులు కళ్యాణ్, రియాజ్ ,ప్రవీణ్, నవీన్ ,రాజేష్ పేరోజ్, సచిన్, తదితరులు, పాల్గొన్నారు.

# రిసోర్స్ పర్సన్స్ సమస్యలు పరిష్కరించాలి

**ప్రజావాణిలో ఎండిని కోరిన యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు చంద్రకళ**



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్రంలో వివిధ మున్సిపాలిటీలలో స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో, పట్టణ పేదరిక నిర్మూలన కార్యక్రమం (మెప్మా)లో పని చేస్తున్న రిసోర్స్ పర్సన్స్ (ఆర్పీలు) సమస్యలు పరిష్కరించాలని, కనీస వేతనం రూ.18,000లు ఇవ్వాలని రిసోర్స్ పర్సన్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జాజుల చంద్రకళ కోరారు. శుక్రవారం హైద్రాబాద్ లోప్రజవాణి కార్యక్రమంలో భాగంగా మెప్మా ఎండి కి వినతిపత్రం సమర్పించిన అనంతరం ఆమె మాట్లాడుతూ పనికి తగ్గ వేతనం ఇవ్వడం లేదని అసరోపించారు. జిఒఎంఎస్ నెంబర్ 164 ప్రకారం పిఎల్ఆర్ స్త్రీ నిధి నుండి గౌరవ వేతనం రూ.4000లు కాకుండా ప్రభుత్వం కనీస వేతనం రూ.18,000లు కనీస వేతనం ఇవ్వాలని కోరారు. బ్యాంకుల నుండి టిఎల్ఎఫ్, టివిఎఫ్, స్వయం సహాయక సంఘాలకు రుణ సౌకర్యం కల్పించాలని కోరారు. సమావేశంలో యూనియన్ నాయకులు కె.రజిత, పద్మ, సరితనాగలక్ష్మి, మైత్రి, నాగమణి, కళావతి, లీల, విజయ, శ్రీదేవి, భాగ్యలక్ష్మి, సుధ, పుష్పలత, సౌజన్య, లక్ష్మిప్రసన్న, సుజాత, రజనిలు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ చలో నల్లగొండ బహిరంగ సభ విజయవంతం చేయాలి









**మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు**

**మున్సిపల్ చైర్మన్ భార్గవ్, సమన్వయకర్త ఆదర్శ్ రెడ్డి**

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

కృష్ణానది ప్రాజెక్టులను కెఆర్ ఎంబికు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 13న తలపెట్టిన చలో నల్లగొండ బహిరంగ సభను విజయవంతం చేయాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు కోరారు. శుక్రవారం సాయంత్రంమిర్యాలగూడ పట్టణం వైదేహి టౌన్‌షిప్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు, మున్సిపల్ ఛైర్మన్ తిరునగర్ భార్గవ్ ఆద్వర్యంలో పట్టణ కమిటీ సమావేశం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే జడ్పిటిసి తిప్పన విజయసింహారెడ్డి, మిర్యాలగూడ నియోజకవర్గ సమన్వయకర్తగా బీఆర్ఎస్ నేత ఆదర్శ్ రెడ్డిలతో చలో నల్లగొండ పోస్టర్ ను భాస్కర్ రావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అన్నాభీమోజు నాగార్జున చారీ, బి.ఆర్.ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్ గౌడ్, బి.ఆర్.ఎస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు బాసాని గిరి, బి.ఆర్.ఎస్ పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు పెండ్యాల పద్మ, తెలంగాణ విద్యార్థి విభాగ ప్రధాన కార్యదర్శి ఏం.డి షోయబ్, నాయకులు కరీం, ఖాజా మొయినుద్దీన్, పట్టణ కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జీలు, అన్ని వార్డుల బిఆర్ఎస్ పార్టీ కమిటీ అధ్యక్షులు, కార్యదర్శులు, పట్టణ కమిటీ సభ్యులు, కార్యదర్శులు, రైతు విభాగం అధ్యక్షులు, మహిళలు, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమీక్ష సమావేశంలో తమ దృష్టికి వచ్చిన సమస్యపై వెంటనే స్పందించిన ఝాన్సీ రెడ్డి

**అక్షిత న్యూస్ రాయపర్తి**

మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయంలో గురువారం జరిగిన రివ్యూ మీటింగ్ లో మహబూబ్ నగర్ గ్రామ రైతులు అడిగిన ప్రధాన సమస్య అయినా కెనాల్ కాలువ మరమ్మత్తు పనులు సమస్య గురించి పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి వెంటనే స్పందించి ఈరోజు



ఆదేశించగా తన సొంత నిధులతో వ్యవసాయ పంట కాలువ మరమ్మత్తు పనులనునిరంజన్ రెడ్డి ప్రారంభించారు. ఎన్నో రోజులుగా ఉన్న సమస్య పరిష్కారం కావడం వల్ల మనకు గ్రామ రైతులు సంతోషాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో నిరంజన్ రెడ్డి,హనుమడ్ల తిరుపతి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్యు నాయక్ , మండల అధ్యక్షులు ఇదులకంటి రవీందర్ రెడ్డి, పెండ్లి మహేందర్ రెడ్డి, ఇల్లందుల భగవాన్ ,గ్రామ పార్టీ అధ్యక్షులు పెళ్లి మొగిలి ఉపాధ్యక్షులు రాజు, ఏలకపేల్లి కొమురయ్య మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# దేశంలో సుస్థిర పాలన బిజెపికే సాధ్యం...



## నర్మెట బిజెపి మండల అధ్యక్షుడు రాజు నాయక్....!!

**జనగామ, అక్షత ప్రతినిధి:**

నర్మెట్ట మండల కేంద్రం లో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు రాజు నాయక్ ఆధ్వర్యంలో గావ్ చలో, బస్తి చలో కార్యక్రమం నిర్వహించారు. గావ్ చలో,బస్తి చలో కార్యక్రమం సందర్భంగా గ్రామ ప్రవాసిగా ప్రజల్లోకి వెళ్లి నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడం జరిగింది అనంతరం ధరావత్ రాజు నాయక్ మాట్లాడుతూ.... నరేంద్ర మోడీ గారి సంక్షేమ పథకాలతో ముద్రించిన కడపత్రాలను , నరేంద్ర మోడీ వికత్ భారత్ సంకల్ప యాత్ర సంబంధించిన క్యాలెండర్ లను పంపిణీ చేయడం జరిగింది.అదే విధంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆర్టికల్ 370 రద్దు చేయడం, త్రిపుల్ తలాఖ్, చంద్రయాన్-2, ఆదిత్య యల్ 1, మంగళ యాన్,గగన్ యాన్,లాంటి అంతరిక్ష అద్భుతాలను, నారి శక్తి మనులకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని చరిత్ర సృష్టించారు, అదేవిధంగా ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉండడం కూడా జరిగింది అని అన్నారు, భారత్ శక్తి చాటేల %+%20 సమావేశాలను నిర్వహించడం గొప్ప చారిత్రాత్మకమైనదనిఉజ్వల యోజన, ఆయుష్మాన్ భారత్, పిఎం కిసాన్, స్వచ్ఛభారత్ ద్వారా మరుగుదొడ్లు విశ్వకర్మ, గరీబ్ కళ్యాణ్ యోజనలతో బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆసరా కావడం జరిగిందని, ఇలా అనేక విజయాలను సాధించడం జరిగింది,ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆధ్వర్యంలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి,బడుగు బలహీన వర్గాల ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించాము అని అన్నారు.రాబోయే పార్లమెంట్ ఎలక్షన్లలో బిజెపి పార్టీ మేనిఫెస్టోలో ఏ అంశాలు పొందుపరచాలని గ్రామ ప్రజల నుండి అభిప్రాయాలను తీసుకుంటున్నామని అన్నారు.రాబోయే పార్లమెంట్ ఎలక్షన్లలో బిజెపి పార్టీ 400కు పైగా ఎంపీ సీట్లు కైవసం చేసుకుంటామని అన్నారు, ముచ్చటగామూడవసారి ప్రధానిగా నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వ ఏర్పాటు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు కొన్నే రాజు మరియు కార్యకర్తలు, గ్రామ ప్రజలు మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# మజీద్ ఏ నూర్ కమిటీ నూతన ఎన్నిక



**అక్షిత న్యూస్ రాయపర్తి**

మండల కేంద్రంలోని మజీద్ ఎ నూర్ నూతన అధ్యక్షునిగా ఎండి హుస్సేన్ పాషా మరియు ఉపాధ్యక్షునిగా ఎండి ఇక్బాల్ లను శుక్రవారం రోజు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మజీద్ ఏ నూర్ గౌరవ అధ్యక్షులు ఎండి అబ్దుల్ రెహమాన్ మరియు మస్జిద్ కమిటీ సభ్యులు రహీమ్ మాజీ అధ్యక్షులు లాయక్ అలీ ల సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మహమ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ మస్జిద్ అభివృద్ధికి పాటుపడుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి కాంగ్రెస్ పార్టీ మైనారిటీ మండల అధ్యక్షులు ఎండి అఫ్రోజ్ మాజీ ఉపసర్పంచ్ ఎండి మహమూద్ గ్రామ మైనారిటీ అధ్యక్షుడు ఎండి ఫిరోజ్ మండల యూత్ నాయకులు ఎండి రియాజ్, ఫిరోజ్,రఫీ,షకీల్, సాజిత్,అక్బర్,అజహర్, రజాక్, యూసుఫ్, షరీఫ్,వసీం, రఫీ, షకీల్, మతిన్, ఆఫ్రోజ్, జావేద్, చాంద్, పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అను నిత్యం తోడుగా ఉంటాను, వారిని కాపాడుకునే జిమ్మేదారి బాధ్యత నాది..-మాజీ ఎమ్మెల్యే నరేందర్

**వరంగల్ ,అక్షిత బ్యూరో:**

36 వ డివిజన్ లో డిప్యూటీ మేయర్ రిజ్వానా శమిమ్ మాసూద్ ఆధ్వర్యంలో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరై ఈ విధంగా మాట్లాడుతు పార్టీ కి కార్యకర్తలే పునాదులు లాంటి వారు మరియు ప్రతి కార్యకర్తను కాపాడుకునే బాధ్యత నాది,బిఆర్ఎస్ పార్టీ కి కార్యకర్తలే పట్టుకొమ్మ లాంటి వాళు ,,కార్యకర్తలు ఎవరు కూడా ఓడిపోయాము అని దిగులు చెందకుండా ధైర్యంగా ముందుకు నడువండి, పార్టీ ని



నమ్ముకున్న కార్యకర్తలకు ఎల్లవేళలా ప్రతి నిమిషం అందుబాటలో ఉంటాము,అంతేకాకుండా మీకు ఎం చిన్న ఆపద వచ్చిన తోడుగా ఉంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ మేయర్ రిజ్వానా శమిమ్ మాసూద్ ,షార్ఫొద్దిన్, డివిజన్ అధ్యక్షుడు యాకయ్య, మర్రి శ్రీను,ముఖ్య నాయకులు, మహిళా నాయకురాలు,యూత్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, Printed at Spoorthi Publication, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Published at H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Editor : Mathangi Guruvaiah, email: akshithatelugudaily@gmail.com, Cell: 9000556444 * RNI NO.APTEL/2011/37073

## ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలి



వార్త 5లో

www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY



తెలంగాణ దిక్సూచి

శనివారం, 10 ఫిబ్రవరి 2024 పేజీలు : 8

# నీటి హక్కులను పరిరక్షించుకుందాం


## మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

కృష్ణనదిపై తెలంగాణ ప్రాజెక్టులు, నీటి హక్కులను భరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర సంస్థ కేఆర్ఎంబీకే అధికారాలు అప్పగించడం ద్వారా, ముందు ముందు జరగబోయే దుష్పరిణామాలను ఖండిస్తూ వాటిని తెలంగాణ ప్రజలకు వివరించేందుకు నల్గొండ పట్టణంలో ఈనెల 13న నిర్వహించ తలపెట్టిన భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మిర్యాలగూడ మాజీ శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు పిలుపునిచ్చారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణం వైదేహి టౌన్‌షిప్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వేములపల్లి, మాడ్గులపల్లి, అడవిదేవులపల్లి మండల ముఖ్య నాయకులతో భాస్కర్ రావు ఆద్వర్యంలో సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిదులుగా బహిరంగసభ మిర్యాలగూడ నియోజకవర్గ సమన్వయకర్త ...మిగతా 2లో



## సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించిన జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

వార్త 8లో

## బల్దియా ఇన్చార్జి కమిషనర్‌గా రాధిక గుప్తా



**వరంగల్, అక్షిత బ్యూరో:**

బల్దియా ఇన్చార్జి కమీషనర్ (అదనపు బాధ్యతలు)గా హన్మకొండ జిల్లా (స్థానిక సంస్థలు) అదనపు కలెక్టర్ రాధికా గుప్తా శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుత కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా వ్యక్తిగత కారణాలపై సెలవుపై వెళ్ళడం వలన హన్మకొండ అదనపు కలెక్టర్ కు అదనపు బాధ్యతలు కేటాయిస్తు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన ఇన్చార్జి కమీషనర్‌ను అదనపు కమీషనర్‌లు అనిసుర్ రషీద్, రవీందర్ యాదవ్, పిఆర్ఓ ఆయుబ్ అలీ, డిప్యూటీ కమిషనర్‌లు రవీందర్, కృష్ణా రెడ్డి, హార్టికల్చర్ అధికారి రమేష్ తదితర అధికారులు కలిసి పూల మొక్కలు, పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## అనురాగ్ యూనివర్సిటీని ముట్టడించిన ఏబీవీపీ



**అక్షితన్యూస్ ఘట్కేసర్ శుక్రవారం 9**

మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల్ లోని వెంకటాపూర్ అనురాగ్ యూనివర్సిటీ వద్ద ఏబీవీపీ నేతలు శుక్రవారం వేలాది మంది కాలేజీ విద్యార్థులతో కలిసి ధర్నా చేశారు విద్యార్థుల ఆత్మహత్యలకు ప్రేరేపిస్తున్న యూనివర్సిటీ గుర్తింపును వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. గతేడాది నుంచి ధర్నా చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వమైనా స్పందించాలన్నారు. యాజమాన్యం వేధింపులతో గురువారం జరిగిన ఓ విద్యార్థి ఆత్మహత్యకు యత్నించాడన్నారు...



## ఆటోలో ప్రయాణించి నిరసన వ్యక్తం చేసిన టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు


వార్త 8లో

## సేవాలాల్ జయంతి ఉత్సవాలు చేపట్టాలి

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

బంజారా సోదరుల ఆరాధ్య దైవం సద్గురు సంత్ శ్రీ శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి సందర్భంగా ఫిబ్రవరి 15న ఆప్షనల్ హాలీడేగా ప్రకటించి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని ఉమ్మడి నల్గొండ జిల్లా మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ఎమ్మెల్సీ రాములునాయక్, అసెంబ్లీ విప్ భీర్ల మల్లయ్య, ఎమ్మెల్యేలు బాలునాయక్, బత్తుల లక్ష్మారెడ్డి , గిరిజన నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని శుక్రవారం కలిసి కోరగా సిఎం సానుకూలంగా స్పందించారని నల్లగొండ డిసిసి అధ్యక్షులు కె.శంకర్ నాయక్ తెలిపారు. సిఎంకు వారు కృతజ్ఞతలు తెలిపారన్నారు.





## జిడబ్ల్యూఎంసీ ఆధ్వర్యంలో అనధికార కట్టడాల తొలగింపు...

వార్త 8లో

# గ్యాస్ సబ్సిడీ దరఖాస్తుల ప్రజా పాలన మొబైల్ యాప్ లో ఎంట్రీ కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

**గరిడేపల్లి అక్షిత న్యూస్.**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన తొమ్మిది గ్యారంటీ పతకాల్లో భాగంగా 500 వందల రూపాయలకే వంట గ్యాస్ కోసం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయాలల్లో స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శి స్థానిక ప్రభుత్వ సంస్థల సిబ్బంది నమోదు చేసిన గరిడేపల్లి మండల కేంద్రమైన గరిడేపల్లి గ్రామంలో ప్రజా పాలనలో భాగంగా వివిధ ప్రజా సంక్షేమ పతకాలు ప్రవేశ పెట్టిన విషయం అందరికి తెలిసిందే కదా...???కంప్యూటర్ లో నమోదు చేస్తున్న సమయంలో మిస్ అయిన గ్యాస్ సబ్సిడీ దరఖాస్తులు ప్రజా పాలన మొబైల్ యాప్ లో ఎంట్రీ చేసే విధనాన్ని సూర్యాపేట జిల్లా కలెక్టర్ వెంకట్రావు పరిశీలించడం జరిగింది. ఈ సందర్బంగా కలెక్టర్ వెంకట్రావ్ మాట్లాడుతూ గరిడేపల్లి గ్రామంలో మొత్తం 581 ఉన్నాయని ఈ రోజు నాటికి 115 పూర్తి అయ్యాయని రెండు రోజుల్లో పూర్తి చేయించాలని అధికారులను ఆదేశించడం జరిగింది, అలాగే అందరికీ సబ్సిడీ వస్తుందని తెలియచేయడం జరిగింది. ఈ



కార్యక్రమంలో ఎంపీపీ పెండెం సుజాత శ్రీనివాస్ గౌడ్, తహసీల్దార్ బండ కవిత, ఎంపిడిఓ వనజ, సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ పి వెంకటరెడ్డి , ఎపివో రాయికింది సురేష్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి సురేష్ , ఫీల్డ్ అసిస్టెంట్ మేకపోతుల సరిత, గ్రామ పంచాయతీ సిబ్బంది, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పర్యవేక్షణ లేక దెబ్బతిన్న కాలువలు - కడియం





## నత్తనడక తో సాగుతున్న కెనాల్ వర్క్స్

## అధికారుల అవగాహన లోపం తో ఆగిన కాల్వల మరమ్మత్తులు



**జనగామ ,అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ రిజర్వాయర్ క్రింద ఉన్న రైట్ మెయిన్ కెనాల్ పనులను మండలంలోని తానేదారి పల్లి, బోయినిగూడెం,కాలువను స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరిశీలించారు. కోమటిగూడెం, కంచనపల్లి, శ్రీమన్నారాయణపురం,నవాబుపేట గ్రామా లను సందర్శించి దిగువ భూములకు నీరు సరఫరా అయ్యే మార్గాల గురించి ఆరా తీశారు.లింగాలఘనపూర్ మండలంలోని గ్రామాలకు నీటి సౌకర్యం కల్పించడానికి చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో ఎమ్మెల్యే చర్చించారు.కాల్వల మీదుగా తానే స్వయంగా పర్యటించి కాల్వల ప్రక్కన ఉన్న చెట్లను పొదలను, తొలగించాలన్నారు. పర్యవేక్షణ లేక కాల్వలో చెట్లు మూళ్ళ పొదలు పెరిగాయన్నారు.చాలా చోట్ల సిమెంట్ లైన్ కూలిందన్నారు.పనులు నత్తనడకన సాగడంపై సిబ్బందిని ఎమ్మెల్యే మందలించారు. బోయినిగూడెం తూముకు షట్టర్లు లేకపోవడం తో నీరు వృధా అవుతూ మిగతా గ్రామాలకు సాగు నీటి కి ఇబ్బంది కాకుండా,కాల్వల మరమ్మత్తులకు ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు స్థానిక జడ్పీటీసీ,ఎంపీపీ లు,స్థానిక ప్రజాప్రతి నిధులు,బీఆర్ఎస్ నాయకులు,నీటి శాఖా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నీటి హక్కులను పరిరక్షించుకుందాం






(మొదటి పేజీ తరువాయి)

పటాన్ చెరు బీఆర్ఎస్ నేత ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం చలో నల్లగొండ పోస్టర్ ను ఆవిష్కరించారు. సమావేశంలో మాజీ శాసన సభ్యులు తిప్పన విజయసింహరెడ్డి, జడ్పీటీసీ కుర్ర సేవ్య నాయక్, అడవిదేవులపల్లి ఎంపిపి బాలాజీనాయక్, జడ్పి కొ ఆప్షన్ సభ్యులు మోహిస్సిన్ అలీ, మండల పార్టీ అద్యక్షులు పాలుట్ల బాబయ్య, నామిరెడ్డి కరుణాకర్రెడ్డి, రైతు సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు నామిరెడ్డి యాదగిరి రెడ్డి, పాక్స్ చైర్మన్ జేర్రిపోతుల రాములు గౌడ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి, కట్టా మల్లేష్ గౌడ్, పేరాల కృపాకర్ రావు, చిర్ర మల్లయ్య యాదవ్, మిర్యాల మధుసూదన్, ఆయా గ్రామాల ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, గ్రామ పార్టీ అద్యక్షులు, బిఆర్ఎస్ కార్యకర్తలు, ఆయా మండలాల, గ్రామాల అన్ని విభాగాల అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు, రైతు విభాగాల సభ్యులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని పీవీ కి భారత రత్న ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేసిన మాజీ మంత్రి పువ్వాడ

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



దేశ ఆర్థిక రంగ పితామహుడు తెలంగాణ బిడ్డ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు కి భారత ప్రభుత్వం దేశ అత్యున్నత పౌర సన్మానం భారతరత్నను ప్రకటించడం పట్ల మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటన ద్వారా హర్షం వ్యక్తం చేశారు.దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తొలి తెలుగు వ్యక్తి పీవీ అని సంస్కరణలు తీసుకొొచ్చి దేశాన్ని ఆర్థిక ఇబ్బందుల నుండి గట్టెక్కిచ్చిన గొప్ప నాయకుడని అన్నారు.పీవీ సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం మాజీ ప్రధానికి భారతరత్న ఇవ్వాలని అనేక మార్లు బిఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రాన్ని కోరిన విషయం గుర్తు చేశారు.దేశ రాజకీయాల్లో ఉన్న వ్యక్తులకు పీవీ స్ఫూర్తిదాయకమని వారికి భారతరత్న ప్రకటించడం పట్ల కేంద్ర ప్రభుత్వానికి మాజీ మంత్రి పువ్వాడ ధన్యవాదాలు తెలియజేశారు.

# కూతురు వివాహానికి సీఎంను ఆహ్వానించిన మంత్రి దామోదర్

**అందోలు, అక్షిత ప్రతినిధి:-**

రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సతీ సమేతంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులను కలిశారు. ఈ సందర్భంగా ఈ నెల 29న జరిగే తన కూతురు త్రిష వివాహ ఆహ్వాన పత్రికను మంత్రి దామోదర్ తన సతీమణి పద్మిని తో కలిసి సీఎం దంపతులకు అందజేశారు. ఇటీవలే కూతురు పెళ్లి నిశ్చయమవడం, తిరుపతిలో నిశ్చితార్థం జరిగిన విషయం కూడా అందరికీ తెలిసిందే.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన భీమా లక్ష్మణ్

**చేర్యాల,ఫిబ్రవరి 9 అక్షిత ప్రతినిధి:**

కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు భీమ లక్ష్మణ్ ముదిరాజ్, శుక్రవారం హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసినారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ బిసి వర్గాల్లో భాగమైన ముదిరాజు కులస్తులు వెనుకబడి ఉన్నారని, ఈ ప్రభుత్వ ఆయంలోనైనా ముదిరాజులను అన్ని రంగాల్లో చోటు కల్పించే విధంగా చూడాలని ముఖ్యమంత్రికి విన్నవించినట్లు తెలిపారు.



# ఇద్దరి అరెస్ట్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



జల్సాలకు అలవాటు పడి దొంగతనాలు చేసిన ఇద్దరిని అరెస్టు చేసినట్టు టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఎ. నర్సింహారావు జారీ చేసిన ఒక ప్రకటనలో శుక్రవారం తెలిపారు. ఈ నెల 6న మిర్యాలగూడ పట్టణం అశోక్ నగర్ లోని తాళం వేసిన మొదటి అంతస్తు ఇంటిలో వారు వెంట తెచ్చుకున్న ఇనుప రాడ్ తో తాళం పగులగొట్టి ఇంట్లోకి వెళ్లి బీరువా తెరచిబంగారం నల్లపూసల హారం, రెండు దిద్దులు, కొంత నగదు చోరీ చేశారని ఆయన తెలిపారు. అదే రోజు మరో వాడలో ఉన్న బజాజ్ ప్లాటినా బైక్ ను చోరీ చేశారని తెలిపారు. బైక్ కు ఉండటం వల్ల కూకట్పల్లి నిందితులు ఆచూకీ లభించగా శుక్రవారం తెల్లవారుజామున వారిని అదుపులోకి తీసుకొని, నల్లపూసల హారం, చెవి దిద్దులు 2 తులాలవి, బైక్, స్మార్ట్ ఫోన్ స్వాధీనం చేసుకున్నామని నిందితులు కార్ డ్రైవర్ అయిన రుద్రాక్ష శీను, ఆలమూరి శ్రీనివాస్ రెడ్డిలను కోర్టులో హాజరు పార్చినట్టు తెలిపారు. కేసును చెదించిన ఎస్ఐ లు కృష్ణయ్య, రాంబాబు సిబ్బందిని అభినందించారు.

# టీఎంఎస్ఎస్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి గా జ్యోతి

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

టీఎంఎస్ఎస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంచార్జి గా నల్లగొండ పట్టణానికి చెందిన నాగుల జ్యోతి ఎంపికయ్యారు. టీఎంఎస్ఎస్



ఫౌండర్, అధ్యక్షులు గద్ద యాదయ్య మాదిగ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగుల జ్యోతి మాట్లాడుతూ దళిత సంఘాల, దళిత జాతి కోసం తన వంతు సేవ చేస్తానని ఆమె అన్నారు. నాపై నమ్మకంతో ఈ బాధ్యతలు ఇచ్చిన టీఎంఎస్ఎస్ ఫౌండర్ కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# అంతరాష్ట్ర జేబు దొంగల ముఠా అరెస్ట్

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

రద్దీగా ఉండే బస్టాండులో మాటు వేసి ప్రయాణికుల విలువైన సామాన్లు దొంగిలించే అంతరాష్ట్ర జేబు దొంగల కిలాడీ గ్యాంగ్ ను ఖమ్మం పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఖమ్మం టౌన్ ఏసీపీ హరికృష్ణ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయనగరం ఎన్టీఆర్ ఏలూరు జిల్లాల చెందిన ఏడుగురు ముఠా సభ్యులు రావుల పార్వతి రావుల రమణ దాసు యేసు మణి దాసు యాకూబ్ మల్లాది సిద్ధరావు కొమ్ము రాము బూరుగు సత్యనారాయణ లు పథకం ప్రకారం ములుగు జిల్లాలో జరుగుతున్న మేడారం సమ్మక్క,సారలమ్మ మహా జాతరకు వెళ్లి అక్కడకు వచ్చే భక్తుల విలువైన వస్తువులు, డబ్బులను చోరీ చేసేందుకు రైలులో బయలుదేరారని తెలిపారు. నిందుతులు ఖమ్మం రైల్వే స్టేషన్ లో దిగి ఖమ్మం బస్టాండు తదితర ప్రాంతాంలో అనుమానాస్పద తిరుగుతున్న నిందుతులను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించడంతో ఈ ముఠా సభ్యుల వ్యవహారం బయట పడిందని తెలిపారు. నిందుతులపై ఖమ్మం వన్ టౌన్ టూ టౌన్ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.రద్దీగా జాతరలు ఉత్సవాలు బస్సు ప్రయాణికుల చుట్టూ నిలబడి దృష్టిని మరల్చి పర్సులు బ్యాగ్ లు కత్తిరించి విలువైన వస్తువులు డబ్బులు చాకచక్యంగా దొంగిలిస్తారని కాబట్టి మేదరం జాతరకు వెళ్లే భక్తులు తమ విలువైన వస్తువుల పట్ల అప్రమత్తంగా వుండాలని విజ్ఞప్తి చేశారు.గత కొన్ని ఏళ్ళుగా ఆంధ్రప్రదేశ్ లో చోరీ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు వీరిపై ఆయా జిల్లాలో 50 కేసుల వరకు నమోదు అయినట్లు తెలిపారు.

# పీవీకి భారతరత్న హర్షనీయం

## మాజీ సర్పంచ్, సీనియర్ కాంగ్రెస్ నేత మధు



**వేములపల్లి,అక్షిత ప్రతినిధి :**

భారతదేశం అత్యంత క్లిష్టమైన పరిస్థితిలోఉండగాభారత ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టినతెలంగాణముద్దుబిడ్డ పీవినరసింహారావు కు కేంద్ర ప్రభుత్వం భారతరత్న అవార్డుతో గౌరవించడం హర్షనీయ మని వేములపల్లి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్, సీనియర్ కాంగ్రెస్ నేతనాగవెల్లిమధుఅన్నారు.శుక్రవారం మండలకేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడుతూకేంద్రప్రభుత్వం భారతమాజీప్రధానమంత్రిపీవినర్సింహారావు మరణానంతరం అయన దేశానికి చేసిన సేవలను గుర్తించి భారతరత్న ప్రకటించడం హర్షనీయమన్నారు. పివినరసింహారావు పేరువింటే గుర్తుకువచ్చేది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాల వ్యవస్థఅని పాఠశాలవిద్యలో గురుకులాలకు ఆజ్యంపోసినఘనచరిత్ర ఆయనసొంతం అన్నారు.ఉమ్మడి నల్లగొండ జిల్లా సర్వేల్, గ్రామంలో మొట్టమొదటి రెసిడెన్షియల్ పాఠశాల నెలకొల్పిన ఘనతకూడాపీవి కే దక్కుతుంద ని,ఆర్థికంగా సామాజికంగా వెనుక బడినప్పటికీ విద్యప్రతిభను చూపే విద్యార్థులకు ఉజ్వలమైన భావిష్య త్తును అందించడమే గురుకుల పాఠశాలల ధ్యేయమని చాటి చెప్పిన పీవి మాటలు ఇప్పటికీ ఎప్పటికి గుర్తుంటా యిన్నారు. 1972లో ఆంధ్ర ప్రదేశ్ రెసిడెన్షి యల్ ఎడ్యుకేషన్ సొసైటీని ఏర్పాటు చేసి పాఠశాలలతో పాటు కళాశాలలను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించిన విధానమే నేటి వెనకబడిన తరగతులసంఘంసొసైటీ , ట్రైబల్ వెల్ఫేర్ సొసైటీ,మైనార్టీ ఎడ్యుకేషన్ సొసైటీ, లఏర్పాటు తోపాటు ఏక లవ్యా ంసిడెన్షియల్ పాఠశాల, మహాత్మాజ్యోతిరావు పూలే కస్తూర్బా గాంధీ బాలికల విద్యాల యం, ఆదర్శపాఠశాలల ప్రారంభానికి ప్రేరణ అయ్యాయన్నారు. విద్యారంగం లో నవశకానికినాందిపలికిన స్ఫూర్తిప్రధాత పీవీ నరసింహా రావు అన్నారు. పీవి నెలకొ ల్పిన రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ విద్యా విధానం విజయవంతమై దళితబహుజనుల బిడ్డలు ఆకాశమే హద్దుగా సామాజికంగా ఆర్థికంగా వెనుకబడినజాతులనుండి ఉన్నత ఉద్యోగాలకు రాగలిగరన్నారు. దేశంలో అత్యుత్తమ సర్వీసులుగా పేర్కొనబడే ఐఏఎస్ ఐపీఎస్ సర్వీసులలో గురుకులా లలో చదువుకున్న విద్యార్థులుఅనేక మంది ఎంపికై దేశానికి సేవాలాడి స్తుండగా అతిచిన్నవయసులోనేఎవరెస్టుశిఖరాన్నిఅధిరోహించిన తొలి దళిత బిడ్డలుమాలావత్ పూర్ణ, ఆనంద్ కుమార్ ఇద్దరూ ఈ గురుకులాలలోచదువుకున్న వారేనని గుర్తు చేశారు.తెలంగాణ రాష్టంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాష్టంలో ఒక జిల్లాకు పీవీ నరసింహా రావుపేరు పెడితే మరింత బాగుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు.

# వరిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

## జోగిపేట ఏడిఏ అరుణ

## క్షేత్రస్థాయిలో వరి పంట పరిశీలన

**అందోలు, అక్షిత ప్రతినిధి :**

వరిలో సస్యరక్షణ చర్యలు చేపట్టి కాండం తొలుచు పురుగును నివారించాలని జోగిపేట ఏడిఏ అరుణ అన్నారు. అందోలు మండలంలోని మన్సాన్ పల్లి గ్రామంలో శుక్రవారం పరిశీలించి వరికి కాండం తొలిచే పురుగు ( మోగి పురుగు ) సోకిందని గుర్తించారు. ఈ సందర్భంగా కాండం తొలిచి పురుగు నివారణపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సారి వాతావరణ మార్పుల వల్ల మొగి పరుగు వరిపై ఎక్కువగానే ఉధృతి చూపిస్తుంది. రైతులు తొలి దశలోనే గుర్తించి నిర్మూ లించుకోవాలన్నారు. సాధ్యమైనంత వరకు ముదురు నార్లు వేయవద్దన్నారు . ఒకవేళ వేయాల్సి వస్తే కొనలు కత్తిరించి వేసుకోవాలి. దీపపు ఎరలను, లింగాకర్షక బుట్టలను అమర్చుకోవాలని సూచించారు.మొగి పురుగు తొలిదశలో ఉన్నప్పుడే హైడ్రోక్లోరైడ్ 8 కిలోల గుళికలను లేదా నాలుగు కిలోల క్లోరాంత్రోనిలిప్రోల్ 0.4 గుళికలను లేదా 6-10 కిలోల పిప్రోనిల్ గుళికలను లేదా ఐదు కిలోల ఫ్లూబెండమైడ్ 0.7 గుళికలను ఎకరాకు చల్లు కోవాలని, ఉధృతి ఎక్కువ ఉంటే క్లోరిఫైరిఫాస్ 50 ఈసీ మందుతో పాటు పైన చెప్పిన మందులను (లిక్విడ్, ఫౌడర్ రూపంలో లభిస్తాయి) మోతాదు మేరకు వాడాలన్నారు . పొలంలో నీరు ఎక్కువగా నిల్వ ఉండకుండా చూడాలి. వరుస తడులు ఇచ్చినట్లయితే వరి తొందరగా కోలుకుంటుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి అనిత, రైతులు దశరథ్, సాలయ్య, మానయ్య తదితరులు పాల్గొన్నారు.



# కొండాపూర్ డివిజన్ పరిధిలో జరుగుతున్న డ్రైనేజీ పనుల తీరును పర్యవేక్షించిన కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ .

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

ప్రతి ఒక్క కాలనీ, బస్తీ సమూల అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నాం అని అన్నారు కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ కొండాపూర్ డివిజన్ పరిధిలోనీ ఓయూ ప్రొఫెసర్ కాలనీలో 80 లక్షలు అంచనా వ్యయంతోనూ, ప్రేమ్ నగర్ ఏ బ్లాకు డంపింగ్ ఏరియాలో 23 లక్షలు అంచనా వ్యయంతోనూ జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ పనులను కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ విచ్చేసి, పనుల తీరును పర్యవేక్షించారు. కార్పొరేటర్ హమీద్ పటేల్ తో బాటుగా జలమండలి అధికారి మేనేజర్ విక్రమ్ రెడ్డి స్థానిక నాయకులు సయ్యద్ ఉస్మాన్, మాక్బుల్ చిచ్చా, అజ్జు, మోబిన్, నియామత్ తదితరులు పాల్గొన్నారు.



# కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పించాలి...!

## సీనియర్ నాయకులు గంగరబోయిన మహేందర్...!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

కాంగ్రెస్ పార్టీలో గత 20 సంవత్సరాల నుండి పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తను గుర్తించి సముచిత స్థానం కల్పించాలని బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగరబోయిన మహేందర్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పార్టీ ఉనికి కోసం పాటుపడే నిజమైన కార్యకర్తలను గుర్తించి రాబోయే రోజుల్లో నామినేట్ పదవులను ఇవ్వాలని కోరుతూ, జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జనగామ నియోజకవర్గం ఇన్చార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డిని , పీసీసీ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని అన్ని ఆలోచించి నిజమైన కార్యకర్తలకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి, మండల స్థాయి పదవులు గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి అధిక మెజారీ తీసుకోచ్చిన మండలాలను, గ్రామాలను గుర్తించి వారికి గౌరవమైన పదవులలో స్థానం కల్పించాలని వారు పత్రిక ముఖంగా కోరుతున్నారు...



# క్షుణ్ణంగా ఈవీఎంల మొదటి దశ తనిఖీ...!

## జిల్లా కలెక్టర్ సీహెచ్. శివలింగయ్య....!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

శుక్రవారం నాడు, కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ గోడౌన్లో ఈవీఎం యంత్రాల మొదటి దశ తనిఖీ (ఎఫ్ఎల్ సి) ప్రక్రియను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్ ఐఏఎస్, రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సీహెచ్. శివలింగయ్య పరిశీలించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవీఎంల మొదటి దశ తనిఖీ ప్రక్రియ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఇంజనీర్ల ఆధ్వర్యంలో కొనసాగుతోందని అన్నారు. అలాగే క్షుణ్ణంగా ప్రతి ఈవీఎం ను పరిశీలిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ మొదటి దశ తనిఖీలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పి. రవీందర్, ఎన్నికల విభాగం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# బచ్చన్నపేట మండలంలో మూడు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీల ఎన్నిక లు...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**









జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని మూడు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట మండలంలోని దబగుంటపల్లి, కొన్నే , రామచంద్రపూర్ , గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలను ఎన్నుకోవడం జరిగిందని, మండల సమన్వయ కమిటీ అధ్యక్షులు అల్వాల ఎల్లయ్య, మండల పార్టీ అధ్యక్షులు వంచ వెంకట్ రెడ్డిలు తెలిపారు. దబగుటపల్లి గ్రామ శాఖ అధ్యక్షునిగా రోడ్ల శ్రీనివాస్ రెడ్డి , ఉపాధ్యక్షులుగా నీలం సిద్ధులు, ప్రధాన కార్యదర్శి అనుప నరసింహులు, యూత్ అధ్యక్షునిగా అనుప నరేష్ , మహిళా అధ్యక్షురాలుగా నల్లగొని కవితను ఏకగ్రీవంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నుకున్నారు... రామచంద్రపురం గ్రామ శాఖ అధ్యక్షునిగా నర్మెట ఆంజనేయులు గౌడ్, ఉపాధ్యక్షులు మోకు నరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా చంద్రమౌళి, మహిళా అధ్యక్షురాలుగా శాడ గొండా స్వాతి రెడ్డి, ఏకగ్రీవంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నుకున్నారు... కొన్నే గ్రామ యూత్ అధ్యక్షునిగా ఉమ్మెంతల సంతోష్ రెడ్డి, ఉపాధ్యక్షులు యాట నాగరాజు, ప్రధాన కార్యదర్శి ఉప్పు అశోక్, మహిళా అధ్యక్షురాలిగా కొప్పురపు సంతోషిని లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సమన్వయ సమితి కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట మండలం సమన్వయ కమిటీ సభ్యులు నల్లగొని బాలకిషన్ గౌడ్, నిడిగొండ శ్రీనివాస్, జంగిటివిద్యనాథ్, నూకల బాల్ రెడ్డి, జిల్లెల్ల దయాకర్ రెడ్డి, ఎండి మసూద్, మండల మహిళా అధ్యక్షురాలు బొమ్మెర్ల వేణు వందన, ఈదులకంటి వెంకట్ రెడ్డి, రామిని మదన్, బండ కింది హరిబాబు, బంద్దారం క్రాంతి కుమార్, గార్లపాటి మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జంగిడి నరేష్. చెరుకూరి శ్రీనివాస్ , తాటికొండ నరసింహ చారి, బడ్కోలు శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచులు వేముల వెంకట్ గౌడ్, ఆనందం, ఆముదాల లక్ష్మీ మల్లారెడ్డి, ఆముదాల లక్ష్మీ మల్లారెడ్డి, సిద్దేశ్వర్ గౌడ్, కొప్పరపు ఎల్లం రెడ్డి, పిట్టల ఇస్తారి, బాలరాజు, సిద్ధులు, నర్మెట చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# కంట్రిబ్యూటరీ పెన్షన్ ఉద్యోగుల సంఘం (టి ఎస్ సి పి ఎస్ ఈ యూ) టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ

**లోప భూయిష్టమైన నష్టపూరిత కాంట్రిబ్యూషన్ పెన్షన్ విధానాన్ని రద్దుచేయాలి**

**పాత పెన్షన్ విధానాన్ని (ఓపిఎస్) ను అమలు చేయాలి**

**కంట్రిబ్యూటరీ పెన్షన్ ఉద్యోగుల సంఘం గరిడేపల్లి మండల అధ్యక్షులు పనితి ఎల్లయ్య**



**గరిడేపల్లి అక్షిత న్యూస్.**

లోప భూయిష్టమైన నష్టపూరిత కాంట్రిబ్యూషన్ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని (ఓపిఎస్) ను అమలు చేయాలని కంట్రిబ్యూటరీ పెన్షన్ ఉద్యోగుల సంఘం గరిడేపల్లి మండల అధ్యక్షులు పనితి ఎల్లయ్య , ప్రధాన కార్యదర్శి భూక్య రమేష్ కోరారు. ఈ రోజు కీతవారిగూడెం ఉన్నత పాఠశాలలో కంట్రిబ్యూటరీ పెన్షన్ ఉద్యోగుల సంఘం టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పాత పెన్షన్ ను పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కీతవారిగూడెం హై స్కూల్ ప్రార్థనోపాధ్యాయురాలు సువర్ణ, రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి నాగేశ్వరావు, జిల్లా కార్యదర్శి పాలూరు అంజయ్య, సత్తూరి బిక్షం, పిట్ట వీరస్వామి , పెండెం వీరస్వామి, మంగమ్మ, నర్సిరెడ్డి, సుమన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలపై బిజేపి ప్రచారం



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలో బిజేపి మండల ప్రధాన కార్యధర్శి పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో పల్లెకు పోదాం పదండి కార్యక్రమంలో భాగంగా చెన్నారం గ్రామంలో ఉపాధీ హామి కూలీలకు కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న విశ్వకర్మ అయుశ్మాన్ భవ ఉజ్వల యోజనా పథకాలు అటల్ పెన్షన్ యోజనా వంటి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. మరోసారి బిజేపి పార్టీని బలపర్చాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు మోహిన్ పాషా తదితురులు పాల్గోన్నారు.

# శిక్షణ ను సద్వినియోగం చేసుకొని ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలి


**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

అధికారులు శిక్షణ ను సద్వినియోగం చేసుకొని ఎన్నికల విధులు సమర్ధవంతంగా నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ అన్నారు. శుక్రవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రానున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా తహశీల్దార్లు సెక్టార్ అధికారులకు ఎన్నికల విధులు డిస్ట్రిబ్యూషన్ రిషిప్షన్ కేంద్రాల నిర్వహణపై ఏర్పాటు చేసిన శిక్షణ అవగాహనా కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు పోలింగ్ పోలింగ్ యంత్రాల నిర్వహణపై పూర్తి అవగాహన కల్గి వుండాలన్నారు. పోలింగ్ కేంద్రంలో ఏర్పాట్లపై ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పాటించాలన్నారు. మాక్ పోలింగ్ పోలింగ్ సందర్భంలో సాంకేతిక సమస్యలు ఎదురయినప్పుడు చేపట్టాల్సిన చర్యలపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు అసెంబ్లీ సెగ్మెంట్ల కేంద్రాల్లో వుంటాయని రిషిప్షన్ కేంద్రం కౌంటింగ్ కేంద్రం వద్ద ఏర్పాటు ఉంటుందని అన్నారు. పోలైన ఇవిఎం ల రవాణా ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా మాత్రమే చేపట్టాలన్నారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ కి ఒక కలర్ కోడ్ తో రవాణా సిబ్బందికి టీ షర్టులు ఇవ్వాలన్నారు. నివేదికను నిర్ణీత సమయంలోగా సమర్పించాలన్నారు. ఎన్నికల సంఘంచే జారీచేసిన హ్యాండ్ బుక్, పూర్తిగా చదివి ఏ సమయంలో ఏం చేయాలి తూచ తప్పకుండా పాటించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రేయినర్లు కొండపల్లి శ్రీరామ్ మధన గోపాల్ లు పవర్ పాయిట్ ప్రజంటేషన్ ద్వారా అధికారుల విధులు భాధ్యతలపై పూర్తి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శిక్షణా సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్ ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల జిల్లా సంక్షేమ అధికారిణి సుమ తహశీల్దార్లు సెక్టార్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్యం పేషెంట్లకు కాదు విద్యాలయాలకు.... పాఠశాలకు వైద్యం చేస్తున్న డాక్టర్ వెంకన్న

**నంగునూరు, అక్షిత ప్రతినిధి:**

నర్మెట ఉన్నత పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ ఆర్ యం పి డాక్టర్ వెంకటేశ్వర రాజు(వెంకన్న) పాఠశాల అభివృద్ధికి గేటు నిర్మాణం కోసం 1,27,000. అక్షరాల ఒక లక్ష ఇరవై ఏడు వేల రూపాయలు స్వంత డబ్బులు వెచ్చించి పాఠశాల సుందరీకరణ




అభివృద్ధికి పాటుపడుతున్నరు. నర్మెట పాఠశాలలోని విద్యార్థులు ఎవరైనా అనారోగ్యంతో బాధపడితే తక్షణమే స్పందించి వారికి ఉచిత వైద్య సేవలు ఎంతో కాలం నుండి అందిస్తున్నారు. వారి సేవలు మరువలేనివి..తల్లిదండ్రులు గ్రామస్తులు మరియు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల మన్ననలు పొందుతూ ప్రతిరోజు పాఠశాలను సందర్శించి పాఠశాల అభివృద్ధికి విద్యాపరంగా మౌలిక వసతులపరంగా సహాయ సహకారాలు అందిస్తున్న ఆర్.ఎం.పి డాక్టర్ వెంకన్న కు ఆ భగవంతుడు ఆయురారోగ్యాలతో పాటు అష్టైశ్వర్యాలు నిండుగా మెండుగా ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూన్నారు. నర్మెట పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థి తల్లిదండ్రులు గ్రామ ప్రజలు.

# బాగ్ అమీర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు :- భోజనాలు ఏర్పాటు, సమస్యలపై పర్యవేక్షణ

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ సూచన మేరకు నియోజకవర్గం నాయకులు విద్యకల్పన గౌడ్, ఏకాంత్ గౌడ్ లు, వివేకానంద నగర్ డివిజన్ లోని బాగ్ అమీర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని సమస్యలను తెలుసు కోవడంతో పాటు, విద్యార్థులకు భోజనాలు ఏర్పాటు చేసి వారితో కలిసి భోజనం చేయడం జరిగింది, ఈసందర్భంగా ఏకాంత్ గౌడ్ మాట్లాడుతు గత పదేళ్ల బి ఆర్ ఎస్ ప్రభుత్వంపాలనలో నిర్వహణ లోపం వల్ల ప్రభుత్వ పాఠశాలలో అనేకసమస్యలు ఉన్నాయి అన్నరు,బాగ్ అమీర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉన్న బాత్రూంలు జామ్అయిపోయా యని, స్వ్యవేంజర్ లేకపోవడం వట్టి సమస్యలను గుర్తించడం జరిగిందన్నారు, ఈకార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ రఘునాథ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గణేష్ గౌడ్,దయాకర్ రెడ్డి,మార్లశ్రీను, బొట్టుశ్రీను, శృతిగౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# నరసింహారావు కుటుంబాన్ని పరామర్శించిన చామల కిరణ్ కుమార్ రెడ్డి

**చేర్యాల,ఫిబ్రవరి 9 అక్షిత ప్రతినిధి:**



చేర్యాల పట్టణంలో ఇటీవల మాజీ జెడ్పిటిసి కొమ్ము నర్సింగరావు తల్లి మరణించినందున, విషయం తెలుసుకొని టిపిసిసి ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డి శుక్రవారం నర్సింగరావు కుటుంబాన్ని పరామర్శించారు. కిరణ్ కుమార్ రెడ్డి వెంట ఉన్న వారిలో మున్సిపల్ కౌన్సిలర్లు చెవిటి లింగం, సందుల సురేష్, నాయకులు ఉట్లపల్లి శ్రీనివాస్, కాటం మల్లేశం, ఎలుగల దుర్గయ్య, ఎండి కాజా, అంబాల నాగేశ్వర్ గౌడ్, బందెల మైపాల్ రెడ్డి, మరియు ఎలుగల నాగరాజ్, పోతిగంటి ప్రసాద్, తుమ్మ శ్రీనివాస్, సువర్ణ, శ్రీకాంత్,టి పరశు రాములు, బుట్టి యాదగిరి, రాజు, వెంకటయ్య , నవాజ్ ఉన్నారు.

# కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూములు

**గత అధికార పార్టీ నాయకుల అండలతో కబ్జాలు.**

**ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా స్పందన లేని అధికారులు.**

**పట్టా భుముల రైతులకు బెదిరింపులు.**

**ఏకంగా చెరువులో సైతం కనుమరుగైపోతున్నాయి .**

**గరిడేపల్లి అక్షిత న్యూస్.**



గరిడేపల్లి మండల కేంద్రం తో పాటు చుట్టుపక్కల గ్రామాలలో ప్రభుత్వ భూములు ఉన్న దగ్గరల్లా కబ్జాలకు గురైనాయి. గత పది సంవత్సరాల నుండి అక్రమ దందాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది. గత పరిపాలనలో అధికార పార్టీ నాయకుల అండదండలతో అక్రమ దందాలు నిర్వహించడంతో పాటు పక్కనే ఉన్న పట్టా పొలాల రైతుల ను కూడా బెదిరింపులకు గురి చేయడం జరుగుతున్నది. అధికార పార్టీ నాయకులతోపాటు కార్యకర్తలు కూడా ఇదే తంతు నిర్వహించడంతోపాటు అధికారులను వారికి అనుకూలంగా మార్చుకొని ప్రభుత్వ ఆస్తులను కాజేయడం జరుగుతుంది. అధికారులు కూడా అధికార పార్టీ రాజకీయ నాయకులకు వత్తాసు పలుకుతూ పలుమార్లు ఫిర్యాదులు చేసిన సరైన స్పందన లేకుండా వారి ఇష్టానుసారంగా వ్యవహరించడం జరుగుతుంది. ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన ప్రభుత్వ అధికారులే గత పాలకులకు తొొత్తులుగా మారడం జరిగింది. ఈ విధంగా అధికారులు వ్యవహరించడంతో ప్రభుత్వ భూములు పూర్తిగా కనుమరుగైపోయినాయి. కాబట్టి ఇకనైనా కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ భూములను కాపాడాలని పలువురు కోరుకుంటున్నారు.

# కామాంధున్ని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవద్దు

**..గాంధీ భవన్ ని ముట్టడించిన మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు**

**..మాన ప్రాణాలని చేరబట్టిన దుర్మార్గుడని ఆవేదన**

**వరంగల్, అక్షిత బ్యూరో:**



స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలో మాజీ ఉప ముఖ్యంత్రిగా పని చేసిన తాటికొండ రాజయ్య ఎమ్మెల్యేగా ఉన్న రోజుల్లో మహిళ కార్యకర్తలకు మానాభి మానాలపై రక్షణ లేకుండా పోయిందని అలాంటి కామందున్నీ కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించ వద్దని స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గం మహిళా నాయకులు కార్యకర్తలు హైదరాబాద్ లోని గాంధీ భవన్ ను ముట్టడించారు. అనంతరం టి.పి.సి.సి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాటికొండ రాజయ్య లాంటి కామాందున్ని కాంగ్రెస్ పార్టీలోకి తీసుకుంటే మహిళా కార్యకర్తలకు నాయకులకు రక్షణ ఉండదని కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలను బెదిరింపులకు, అక్రమ కేసులకు పాల్పడిన ఘటనలు గుర్తు చేసుకోవాలని ఇప్పటికే నాయకులను, కార్యకర్తలు అన్నో వ్యస ప్రయాసాలకు ఓర్చుకున్నారని ఇప్పుడు తాటికొండ రాజయ్య పార్టీలోకి వస్తే ఆయన అనుచరుల పెత్తనం నడుస్తుందని మళ్ళీ కాంగ్రెస్ కార్యకర్తలకు నాయకు లకు అన్యాయం జరుగుతుందని హెచ్చరించారు.

# ఉద్యోగులు పనిచేసినచోట ప్రజా మన్ననలు పొందాలి.

**జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామారావు నాయక్**

**సూర్యాపేట /అక్షిత ప్రతినిధి:**



ఉద్యోగస్తులకు బదిలీలు సహజమని మనం పనిచేసిన చోట సేవ చేసి ప్రజల మన్ననలు పొందాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామారావు నాయక్ అన్నారు.జిల్లా ఉద్యాన శాఖ అధికారిగా విశిష్ట సేవలు అందించి సంగారెడ్డి జిల్లాకు బదిలీ పై వెళ్తున్న బెల్లంకొండ శ్రీధర్ గౌడ్ ఆత్మీయ వీడుకొలు సమావేశం జిల్లా కలెక్టర్ కార్యాలయం లొ శుక్రవారం నిర్వహించారు.ఈ సమావేశం లొ ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఉద్యోగంలో బదిలీలు సహజమని ప్రతి ఒక ఉద్యోగి నిబద్ధతతో పని చేస్తూ తమ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. సూర్యపేట జిల్లాలో ఉద్యాన శాఖ ద్వారా శాఖ అభివృద్ధి కి రైతుల శ్రేయస్సు కోసం శ్రీధర్ విశేషంగా కృషి చేశారాన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన అధికారి శ్రీధర్ గౌడ్ ను ఉద్యాన శాఖ సిబ్బంది,, పతంజలి ఆయిల్ ఫామ్ కంపెనీ సిబ్బంది, డ్రిప్ కంపెనీ సిబ్బంది తో పాటు వివిధ శాఖల అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లొ పట్టుపరిశ్రమ జిల్లా అధికారి ఎస్ వీరకుమార్, ఉద్యాన అధికారులు కన్నా జగన్, స్రవంతి, అనిత, టి ఎన్ జి ఓ జిల్లా కార్యదర్శి దున్న శ్యామ్, కె వి కె రైతు మిత్ర వ్యవస్థాపకులు ఉపేందర్ రెడ్డి, ఆయిల్ ఫామ్ కంపెనీ మేనేజర్ జె హరీష్, సూపరిండెంట్ నరహరి, ఏవో మురళి, నరేష్, నరేందర్,ఝాన్సీ, సిబ్బంది రంగు ముత్యం రాజు, భద్రాచలం, సుధాకర్ రెడ్డి, వెంకట్ సుధాకర్, సాయి, మల్లేష్ అనిల్ సైదులు నరసింహ గణేష్ తో పాటు పలువురు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారంలో పిఆర్టీయూ ముందంజ

**పిఆర్టీయూ మండల అధ్యక్షుడు ఎస్.నరోత్తంరెడ్డి**

**అందోలు, అక్షిత ప్రతినిధి :**

ఉపాధ్యాయుల సమస్యల సాధనలో పిఆర్టీయూ ముందంజలో ఉందని పిఆర్టీయూ మండల అధ్యక్షుడు ఎస్.నరోత్తంరెడ్డి అన్నారు. శుక్రవారం పిఆర్టీయూ సంఘం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జోగిపేటలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో పీఆర్టీయూ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఆర్టీయూ సంఘం ఏర్పడి సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు. నేడు ఉపాద్యాయులు అనుభవించే సౌకర్యాలు, సదుపాయాలు పిఆర్టీయూ సంఘం చేసిన పోరాటాల ఫలితమే అన్నారు. ఉపాద్యాయుల సమస్యలపై నిర్విరామంగా పోరాడుతున్న ఏకైక సంఘం పిఆర్డీయూ అన్నారు.అనంతరం విశేష సేవలందించిన పిఆర్టీయూ సీనియర్‌సభ్యులు టి. మధుసుధన్, ప్రేమ్కుమార్, ఆశయ్య, విశ్వనాథం లను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పిఆర్టీయూ నాయకులు మంజ్యూనాయక్, అజిత్ ప్రసాద్, జి. అనిల్ కుమార్, నవీన్ కుమార్, సుభాష్, శ్రీనివాస్, మహేందర్, మౌళానా తదితరులు పాల్గొన్నారు.



# టీజీటీఏ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేలనం



**వరంగల్, అక్షిత బ్యూరో:**

ఎన్నో ఉద్యమాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని స్వరాష్ట్రంలో భూ రికార్డుల ప్రక్షాళన చేసి నాటి పాలకుల మెప్పు పొందామని కానీ అదే పాలకులు రెవెన్యూ శాఖను ప్రజలకు దురం చేసే విధానాలను చూశామని చిన్నా భిన్నమైన రెవెన్యూ ఉద్యోగులు అందరు కలిసి మాట్లాడాల్సిన సందర్భంగా పదకొండవ తేదీన ఉదయం పదకొండు గంటలకు భీమవరం లోని కేఎల్ఎన్ కన్వెన్షన్ హాల్ నందు ఉమ్మడివరంగల్ జిల్లా రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా రెవెన్యూ ఉద్యోగుల జేఏసీ చైర్మన్, డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, వి.లచ్చిరెడ్డి ముఖ్య అతిదిగా హాజరు కానున్నారని సంఘం ప్రతినిధులు బండి నాగేశ్వరరావు మహమ్మద్ ఇక్బాల్ అహ్మద్ తెలిపారు శుక్రవారం హనుమకొండ కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూకొత్త రెవెన్యూ చట్టం అంటూ సర్దుబాటు, సర్వీసు క్రమబద్ధీకరణ పేర్లతో క్షేత్రస్థాయిలో పని చేసే ఉద్యోగులను రెవెన్యూ శాఖకు దూరం చేసిన విషయం తెలిసిందే అయినాఇలాంటి పరిస్థితుల్లో దెబ్బ తిన్న రెవెన్యూ ఉద్యోగుల మనోభావాలను, మిగతా వారిలో ఉన్న ఆందోళనను, నష్టపోయిన 'పే, సర్వీస్ ప్రొటెక్షన్, కోల్పోయిన పదోన్నతులు, వివిధ హెూదాలలో రెవెన్యూ శాఖలోనే కొనసాగుతూ నిత్యం ఎదుర్కొంటున్న ఇబ్బందులు, బాధలను, ఇతర సమస్యలపై మాట్లాడుకు ందామన్నారు. చెట్టుకొకరు, పుట్టకొకరమయ్యామని రెవెన్యూ కుటుంబ సభ్యులను, ఉద్యోగ సంఘాలను ఏకతాటిపైకి తెద్దామని. ఉద్యోగులలో భరోసాను నింపుదామన్నారు. ఈ సమా వేశం లో రెవెన్యూ అన్ని విభాగాల ఉద్యోగులు పాల్గొంటారని తెలిపారు.

# ఓ ఆర్ ఆర్ పై వాహనదారులకు అవగాహన

**అక్షితన్యూస్ ఘట్కేసర్ శుక్రవారం 9**




మానవ తప్పిదాల వల్లే ఎక్కువ శాతం ప్రమాదాలు సంభవిస్తున్నాయని, ప్రతి 3 నిమిషాలకు ఒక్కరూ రోడ్డు ప్రమాదాలలో చనిపోతున్నారని ఘట్కేసర్ ట్రాఫిక్ సి ఐ కృష్ణంరాజు అన్నారు శుక్రవారం ఘట్కేసర్ ఔటర్ రింగురోడ్డు టోల్ ప్లాజా దగ్గర వాహనదారులకు ఓ ఆర్ ఆర్ అధికారులు మరియు ట్రాఫిక్ సిబ్బంది అవగాహన కల్పించారు ఔటర్ పై పాటించాల్సిన జాగ్రత్తలపై ప్రతి నెలలో రెండు సార్లు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపిన టోల్ మేనేజర్ రతన్ సింగ్ , ఔటర్ పై వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులూ తలెత్తకుండా డయల్ లో 104449 తో సమస్యలను అధిగమించామని , వాహనదారుల ట్రాఫిక్ రూల్స్ పాటించాలని కోరారు. వాహనదారులు అతివేగం జాగ్రత్త మద్యపానం సేవించడం వల్ల ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయని అన్నారు మద్యపానం సేవించి వాహనం నడిపే వాళ్లపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్డు ప్రాజెక్టు హెడ్ కర్నల్ గిరీశ్వర్, సుధీర్ కుమార్, అఖిల్ సింగ్, రమేష్ బాబు, అనిల్ జాన్, రతన్ ప్రతాప్ సింగ్, మనోహర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు..

# తెలంగాణ ఖ్యాతిని ఖండాంతరాలకు చాటిన మహా మేధావి పీవీ...

**-తెలంగాణ ముద్దు బిడ్డ పివి కి భారత రత్న అవార్డు దక్కడం ప్రజలందరికి గర్వ కారణం**

**-భారత రత్న ఇవ్వాలని పలు మార్లు బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ గారు కేంద్రాన్ని కోరడమే కాకుండా అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపారు.**

**-బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ గారు పి.వి కూతురుకి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించి వారి కుటుంబానికి సమున్నత గౌరవాన్ని ఇచ్చారు.**

**- ట్యాంక్ బండ్ మీద పి.వి విగ్రహం..నెక్లెస్ రోడ్ కు పి.వి మార్గ్ గా నామకరణం,అసెంబ్లీలో చిత్ర పటం పెట్టిన ఘనత కేసిఆర్ దే..**

**-పి.వి కి భారత రత్న కోసం కృషి చేసిన కేసిఆర్ గారికి, భారత రత్న ప్రకటించిన కేంద్రానికి ధన్యవాదాలు**

**జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి....**

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



తెలంగాణ ఖ్యాతిని ఖండాంత రాలకు చాటిన మహా మేధావి పీవీ..తెలంగాణ బిడ్డ, పివి కి భారత రత్న అవార్డు దక్కడం తెలుగు ప్రజలందరికి గర్వ కారణమని, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ...బహుముఖ ప్రజ్ఞాశాలి, తెలంగాణాకే తలమానికంగా నిలిచి, వివిధ రంగాల్లో కృషి చేసిన మాజీ భారత ప్రధాని పీవీ నరసింహారావు కు భారతరత్న పురస్కారం ప్రకటించాలని బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ గారు పలుమార్లు కేంద్రాన్ని కోరడమే కాకుండా తెలంగాణా అసెంబ్లీ లో ఏకగ్రీవ తీర్మానం చేశారని ఈ సందర్భంగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి గుర్తు చేశారు..పి.వి కూతురు వాణి దేవికి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించి వారి కుటుంబానికి సమున్నత గౌరవాన్ని ఇచ్చారనీ పేర్కొన్నారు..బిఆర్ఎస్ ప్రభుత్వం స్వరాష్ట్రంలో పీవీకి సముచిత గౌరవాన్నిచ్చింది. ఆయన జయంతి, వర్ధంతి కార్యక్రమా లను అధికారికంగా నిర్వహించింది. ఏడాది పాటుగా పీవీ శత జయంతి ఉత్సవాలను నిర్వహించింది..క్లిష్ట సమయంలో దేశాన్ని కాపాడిన తెలంగాణ ముద్దు బిడ్డ పీవీ నరసింహారావు..తెలంగాణ ఠీవి మన పీవీ అని కేసిఆర్ గారు సగర్వంగా అన్ని వేదికల మీద చెప్పారు..పి.వి గౌరవార్థం ట్యాంక్ బండ్ మీద ఆయన విగ్రహం, జయంతి ఉత్సవాలు, నెక్లెస్ రోడ్ ను పి.వి మార్గ్ గా మార్పు, అసెంబ్లీ లాబీ హాల్ లో ఆయన చిత్రపటాన్ని పెట్టారని గుర్తు చేశారు.పి.వి కి భారత రత్న కోసం కృషి చేసిన కేసిఆర్ గారికి, భారత రత్న ప్రకటించిన కేంద్రానికి ఎమ్మెల్యే పల్లా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఖమ్మం మహిళా ప్రాంగణంలో అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

**-మహిళా ప్రాంగణాధికారిణి వేల్పుల విజేత**

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



ఖమ్మం మహిళా ప్రాంగణంలో తాత్కాలిక ప్రతిపాదికపై రెండు అధ్యాపకుల పోస్ట్ లకు మహిళా అభ్యర్థు లను దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఖమ్మం జిల్లా మహిళా ప్రాంగణాధికారిణి వేల్పుల విజేత ఓ ప్రకటనలో తెలిపారు.కంప్యూటర్ ట్రైనర్ - 1 పోస్ట్ కు ఏదైనా డిగ్రీ మరియు కంప్యూటర్ లో పిజీడిసిఎ తో పాటు ఆపైన అర్హతలు కల్గి ఉండి 5 ఏండ్లు బోధనా అనుభవం కలిగిన మహిళా అభ్యర్దులు దరఖాస్తు చేయలన్నారు.నర్సింగ్ ట్యూటర్ పోస్ట్ కు బీఎస్సీ నర్సింగ్ /ఎంపిహెచ్ డబ్యూ(మహిళ) పూర్తి చేసి 5-10 ఏండ్ల భోదనా అనుభవం ఉండలన్నారు.అర్హత గల మహిళా అభ్యర్థులు ధరఖాస్తులను ఈనెల 12 వ తారీకు మధ్యాహ్నం 3 గంటల లోపు జిల్లా మహిళా ప్రాంగణం టేకులపల్లి ఖమ్మం నందు సమర్పించాలని తెలిపారు. ఇట్టి పోస్టులకు సంబందించిన ఇంటర్వ్యూలు 12 న సాయంత్రం 4 గంటలకు జిల్లా మహిళా ప్రాంగణం ఖమ్మం ఆఫీస్ నందు నిర్వహించబడుతుందని తెలిపారు.అధ్యాపక అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని అర్హత కలిగిన మహిళలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మహిళా ప్రాంగణాధికారిణి వేల్పుల విజేత తెలియజేసినారు. ఇతర వివరాలకు నేరుగా జిల్లా మహిళా ప్రాంగణం ఖమ్మం ఆఫీస్ నందు లేదా సెల్ నెంబర్ 7660022512 నందు సంద్రించాలన్నారు.

# ట్రాఫిక్ రూల్స్ పాటించాలి సురక్షితంగా ఇంటికి చేరాలి

## 35వ రోడ్డు భద్రత వారోత్సవాల్లో సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే బి కే

**సూర్యాపేట /అక్షిత ప్రతినిధి:**

రోడ్డు భద్రత అనేది మన అందరి సమష్టి బాధ్యత అని, ప్రమాదాలకు విలువైన జీవితాన్ని బలి చేయవద్దని సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే బి కే అన్నారు. 35వ రోడ్డు భద్రత ఉత్సవాలలో భాగంగా శుక్రవారం సూర్యాపేట పబ్లిక్ క్లబ్ లో జరిగిన ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ఆటో డ్రైవర్లకు, వాహనదారులకు విలువైన సలహాలు, సూచనలు అందిస్తూ ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. అతివేగం తోనే అనర్థాలు జరుగుతాయని, సాధారణంగా ప్రమాదాలకు కారకులైతే రెండు సంవత్సరాల జైలు శిక్ష ఉంటుందని, మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదాలకు కారకులైతే 10 సంవత్సరాల జైలు శిక్ష పడే అవకాశం ఉందని ఆయన వివరించారు. ప్రమాదాలకు కారకులుగా మారవద్దని, ఆర్థికంగా జీవితాలను నష్టపరుచుకోవద్దని సూచించారు. అలసత్వం, నిర్లక్ష్యంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ప్రమాదాలు జరగటం వలన మీ కుటుంబంతోపాటు ఇతరుల కుటుంబాలు కూడా రోడ్డున పడతాయని ఆయన వివరించారు. జీవితం చాలా విలువైనదని, రోడ్డు భద్రత ఇంకా ముఖ్యమైనదని, ప్రమాదాల నివారణకు పోలీస్ కు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ట్రైనీ ఐపీఎస్ రాజేష్ మీనా, డి.ఎస్.పి పరిక నాగభూషణం, పట్టణ సీఐ జి రాజశేఖర్ లు మాట్లాడుతూ ప్రతివారు కూడా తమ వాహనాలకు ఇన్సూరెన్స్, ఫిట్ నెస్, లైఫ్ టాక్స్ కలిగి ఉండాలని, వ్యక్తిగతంగా డ్రైవింగ్ లైసెన్సు ఉండాలని తెలిపారు. హెల్మెట్ లేకపోవడం వల్ల తలకు తీవ్ర గాయాలు చనిపోయే సంఘటనలు ఎక్కువగా ఉన్నాయని వారు అన్నారు. ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన ప్రతి డ్రైవర్ కలిగి ఉండాలని, తద్వారా ప్రమాద రహితంగా వాహనాలను నడపొచ్చని సూచించారు. కుటుంబానికి యజమాని అయిన డ్రైవర్లు చిన్న చిన్న తప్పిదాలతో ప్రమాదాలకు కారకులుగా ఉంటున్నారని, ప్రమాదాలు జరగడం వల్ల వాహనం నడిపే వారే కాకుండా అందులో ప్రయాణించేవారు, ఎదురుగా ఇతర వాహనాన్ని ఢీకొన్నప్పుడు అందులో ఉన్నవారు కూడా ఆర్థికంగా నష్టపోవడం, కొన్ని సందర్భాలలో ప్రాణాలను కోల్పోవడం అందరం గమనిస్తూనే ఉన్నామని, ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోకుండా ప్రతివారు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. పట్టణంలో ట్రాఫిక్ కు ఇబ్బంది కలిగించకుండా ఆటో స్టాండ్లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ నవీన్ కుమార్, సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు. పోలీస్ కళాబృందం వారు పాడిన పాటలు రోడ్డు ప్రమాదాల గురించి అవగాహన కల్పించడంతోపాటు, ఆచరణలో చూపిస్తే ప్రమాదాల నివారణకు తోడ్పాటు అందించేలా ఉన్నాయి. ప్రమాదాలు జరిగితే జరిగే నష్టాల గురించి, తమ కుటుంబ సభ్యులను, కొడుకులను ప్రమాదంలో కోల్పోతే వచ్చే కష్టాలను, నష్టాలను వివరిస్తూ కన్నతల్లులు, కుటుంబ సభ్యులు, భార్య, పిల్లలు పడే నరకయాతన, వేదనను తమ పాటలు ద్వారా వినిపించారు.




# అన్నదానం మహాదానం

**సూర్యాపేట /అక్షిత ప్రతినిధి:**

జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్ లో వాసవి కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుద్ధా మంగయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు వాసవి కపుల్స్ క్లబ్ ప్రెసిడెంట్ బుద్ధా శ్రీనివాస్ శుక్రవారం రోజు న పేద ప్రజలకు అమావాస్య అన్నదానం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ మాకంటే ముందు తరం వారు అమావాస్య రోజున అన్న దానాలు చేస్తే మంచి ఫలితం కలుగుతుందని ఒక తరం వారు చెప్పుకునేది ,అందుకే అమావాస్య రోజున పేద ప్రజలకు అన్నదానము నిర్వహించడం అభినంధనీయామన్నారు . పన్నెండు నెలల పాటు ప్రతి అమావాస్య కు మా తండ్రి గారి పేరు మీద అన్నదానం నిర్వహిస్తామన్నారు . ఈ కార్యక్రమంలో వాసవి కపుల్స్ క్లబ్బు గవర్నర్ రాచర్ల కమలాకర్, సెక్రటరీ పబ్బతి వేణుమాధవ్, కలకోట్ల లక్ష్మయ్య, సింగరి కొండ రవీందర్, తోట శ్యామ్ కుమార్, ఆర్ సి మిట్టపల్లి రమేష్, ఐపిసి వెంపటి శబరినాథ్, ఆర్ ఇ సి మంచాల శ్రీనివాస్, జెడ్ సి సంతోష్, ఉమేష్, బుద్ధా రంగమ్మ, బుద్ధా శ్రీదేవి, సౌమ్య తదితరులు పాల్గొన్నారు.



# ఆటోలో ప్రయాణించి నిరసన వ్యక్తం చేసిన టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు




**ఎల్బీనగర్, అక్షిత ప్రతినిధి**

తెలంగాణా లోని ఆటో కార్మికులకు మద్దతుగా వారికి నెలకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని, ఆటో కార్మికు ల కుటుంబాలు రోడ్డున పడకుండా చూసే బాధ్యత ప్రభుత్వానికి ఉందని, శు క్రవారం హైదరాబాద్ న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ నుంచి అసెంబ్లీ వరకు ఆటో కార్మికులకు మద్దతుగా తెలంగాణ బి ఆర్ ఎస్ ఎమ్మెల్యేలందరూ అసెంబ్లీ వరకు ఆటోలో ప్రయాణి ంచి తమ నిరసన తెలుపడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు మరియు ఎల్బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మరియు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు పాల్గొనడం జరిగింది.

# జిడబ్ల్యూఎంసీ ఆధ్వర్యంలో అనధికార కట్టడాల తొలగింపు...

**వరంగల్, అక్షిత బ్యూరో:**

జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ ఆదేశాల మేరకుగ్రేటర్ వరంగల్ పరిధిలోని 40వ డివిజన్ ఉర్సు కరిమాబాద్ ప్రాంతం లో అనధికారికంగా ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించిన భవనాన్ని, అనధికారికంగా నిర్మించిన పెంట్ హౌస్ కట్టడాలను బల్దియా పట్టణ ప్రణాళిక అధికారులచే శుక్రవారం తొలగించడం జరిగింది. టీఎస్బిపాస్ లో అనుమతి పొంది నిర్మాణాలను ఎలాంటి డివియేషన్ లేకుండా మంజూరైన ప్లాన్ ప్రకారం నిర్మించుకోవాలని, అనుమతి లేకుండా అనధికారికంగా కట్టడాలు, స్థలాలను అక్రమించుకుని నిర్మాణాలు చేస్తే వాటిని కూల్చడంతో పాటు మునిసిపల్ ఆక్ట్ ననుసరించి కఠిన చర్యలు తీసుకోని, క్రిమినల్ కేసు నమోదు చేయడం జరుగుతుందని సిటీ ప్లానర్ వెంకన్న తెలిపారు. బల్దియా ఏసీపి శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో జరిగిన కూల్చివేతలలో పట్టణ ప్రణాళిక, పోలీసు అధికారులు,. డిఆర్ఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుల విషయంలో పకడ్బందీ చర్యలు తీసుకోవాలి ...కలెక్టర్ ప్రావీన్య

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో సమీక్షిస్తున్న జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తదితర సంబంధిత అధికారులు సభ్యులు.



# వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించిన జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

**వనస్థలిపురం, అక్షిత ప్రతినిధి**



శుక్రవారం బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని బి.యన్.రెడ్డి నగర్ ఎస్బిఐ బ్యాంక్ లో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వికసిత్ భారత్ సంకల్ప యాత్ర లక్ష్య సాధనలో ప్రజలే ప్రచారకర్తలని అర్హత ఉన్న ఏ ఒక్కరూ పథకం లబ్ధి పొందకుండా మిగిలిపోకూడదనే గొప్ప లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించారని. భారతదేశాన్ని బాగా అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో మోడీ విశేష కృషి చేస్తున్నారని. ప్రతి పేదవారు అభివృద్ధికీ అన్ని సదుపాయాలూ అందించాలనే ఉద్దేశంతో వివిధ విధానాలు, పథకాలను ప్రభుత్వం ప్రారంభించిందనీ మరియు అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ కేంద్ర ప్రభుత్వం యొక్క పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ రవీందర్ రెడ్డి, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ విష్ణువర్ధన్ రావు, పార్టీ సీనియర్ నాయకులు శంకరయ్య గౌడ్, చేనేత మోర్చా కన్వీనర్ రఘురాం నేత, అర్బన్ జిల్లా కార్యవర్గ సభ్యులు నరసింహారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి శరత్ కుమార్, డివిజన్ ప్రధాన కార్యదర్శి ముడుపు సందీప్ రెడ్డి, ఉపాధ్యక్షులు మెట్టుపల్లి సంతోష్ రెడ్డి, విహెచ్పి ప్రాంత సంచారక్ శ్రీనివాస్ శర్మ ,నాయకులు జైపాల్ రెడ్డి, రవిశంకర్, మధుసూదన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కామేష్, కిషోర్, సురేష్ కుమార్, భాను మరియు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు గొర్రెకుంట విద్యార్థులు



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జనవరి'28 న సుందరయ్యనగర్ ఉన్నత పాఠశాల లో జరిగిన జిల్లాస్థాయి సాఫ్ట్ బాల్ జూనియర్స్ విభాగం ఎంపిక పోటీలలో గొర్రెకుంట ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. బి.శ్రీచరణ్,ఎల్.అక్షయ్ ఎల్.స్వదీప్ లు ఈనెల 10,11,12వ తేదీలలో ధర్మసాగర్ లో జరుగబోయే రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల వర్గాలు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను 15వ డివిజన్ కార్పొరేటర్ ఎ.మనోహర్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.జ్యోతిర్మయి, పీ ఈ టి రఘువీర్,సాఫ్ట్ బాల్ జిల్లా బాధ్యులు అశోక్ బాబు ,ముఖర్జీ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

# పీవీకి భారత రత్నతో తెలంగాణా సమాజం గర్విస్తుంది

### -కేసీఆర్ సర్కార్ లోనే పీవీకి సముచిత స్థానం
### -పీవీ కి భారత రత్న అడిగింది బీఆర్ఎస్ పార్టీనే
### -పీవీకి భారత రత్న ఇవ్వడం పట్ల ఎంపీ నామ నాగేశ్వరరావు హర్షం

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



అద్భుతమైన పరిపాలనా ఆర్థిక సంస్కరణలతో తెలంగాణా ఖ్యాతిని ఖండాంతరాలకు చాటిన తెలంగాణా ముద్దుబిడ్డ పీవీ నరసింహారావుకు భారత ప్రభుత్వం భారత రత్న ప్రకటించడం యావత్ తెలంగాణా సమాజం గర్విస్తుందని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శుక్రవారం ఇక్కడ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. జీవితాంతం రైతు సంక్షేమం కోసం కృషి చేసిన వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ కు కూడా భారత రత్న ఇవ్వడం పట్ల ఎంపీ నామ సంతోషం వ్యక్తం చేశారు. పీవీ కి భారత రత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణా అసెంబ్లీలో తీర్మానం చేసిన విషయాన్ని నామ గుర్తు చేశారు. పీవీ తెలంగాణా ముద్దు బిడ్డ అని ఆయన్ని భారత రత్న తో గౌరవించాలని గతంలో కేసీఆర్ కోరారని నామ పేర్కొన్నారు. ఈ విషయమై లోక్ సభలో పలుమార్లు ప్రస్తావించడం జరిగిందని అన్నారు. పీవీ కి భారత రత్న ఇవ్వాలని మొదటిసారి డిమాండ్ చేసింది బీఆర్ఎస్ పార్టీనేనని నామ అన్నారు. ఆయనకు కేసీఆర్ సర్కార్ సుముచిత స్థానం కల్పించి ఆయన వర్ధంతి, జయంతి ని కూడా నిర్వహించిందని ఏడాది పాటు పీవీ శత జయంతోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగిందని నామ తెలిపారు. కేసీఆర్ ప్రతిపాదన మేరకు కేంద్రం పీవీ స్మారక తపాలా బిళ్ళ విడుదల చేసిందన్నారు. పీవీ కుటుంబ సభ్యులకు ఎంపీ నామ నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు. పీవీ ప్రధానిగా అన్నింటా తనదైన ముద్ర వేశారని అన్నారు. పీవీ తెచ్చిన ఆర్థిక సంస్కరణలు ఆర్థిక సంక్షోభాన్ని అధిగమించి దేశాన్ని అభివృద్ధి వైపు పరుగులు తీయించాయ ని కొనియాడారు. విదేశాంగ విధానాన్ని నూతన పథంలో నడిపించిన పీవీ దేశాన్ని అజయమైన శక్తిగా మార్చారని అన్నారు. దేశం వేగవంతమైన వృద్ధిని సాధించడం వెనుక పీవీ ఆర్థిక సంస్కరణలు కీలక పాత్ర వహించాయని నామ పేర్కొన్నారు.